నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 04, డిసెంబర్ 2022 16 పేజీలు





## బుధవారం బోధన కార్యక్రమంతో సత్ఫలితాలు

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2లో...

# స్వీప్ కార్యక్రమాలలో మరింత వేగం పెంచాలి

## ఎలక్ట్రోల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయా దేవి



2లో...

ప్రభాతవార్త, సూర్యాపేట

జిల్లాలో స్పెషల్ సమ్మరి రివిజన్‌లో 18 నుండి 21 సంవత్సరాల వయస్సు గల వారిని ఓటరుగా నమోదు కానీ యెడల గ్రామ గ్రామాన ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఓటరుగా నమోదు చేయాలని ఎలెక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ బి.బాల మాయా దేవి అధికారులను సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని జిల్లాలో చేపట్టిన స్పెషల్ సమ్మరి రివిజన్ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, అదనపు కలెక్టర్ యస్. మోహన్ రావుతో కలిసి పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మాట్లాడుతూ జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలని అన్నారు. జిల్లాలో వికలాంగులకు ఓటరుగా నమోదు చేయుటకు ఆచివీ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగం పెంచాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజక వర్గాలలో పురుషుల ఓటర్లు 452396 , మహిళా ఓటర్లు 461382 అలాగే ట్రాన్స్ జెండర్స్ 22 మంది మొత్తం 913800 మంది



2 లో..

## రైతుబంధు కోసం..

# ఎదురుచూపు

యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభంతో రైతుబంధు పైకం జమ చేయాలంటున్న రైతులు

**నడిగూడెం, ప్రభాతవార్త : యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. సాగర్ ఎడమ కాలువ, చెరువులు, వ్యవసాయ బావులు, బోర్ల కింద పనులు ఊపందుకున్నాయి. రైతులు విత్తనాలను కొనుగోలు చేసుకుని నారుమళ్లు కూడా సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ పనులకు పెట్టుబడి అవసరమున్నందున రైతుబంధు పైకాన్ని ఖాతాల్లో జమ చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రధానంగా సన్న, చిన్నకారు రైతులు పెట్టుబడులు పెట్టేందుకు ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడంతో ప్రభుత్వ పైకం కోసం ఎదురు చూస్తున్నారు.**

ఈ నెలలో రైతుల ఖాతాల్లో రైతుబంధు పైకాన్ని జమ చేస్తామని ప్రభుత్వం పేర్కొన్న నేపథ్యంలో వెంటనే జమ చేయాలని రైతులు కోరుతున్నారు. 2018వ సంవత్సరం వానాకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసింది. ఒక్కొక్క ఎకరానికి రూ. 4 వేలు పథకం కింద రైతుల ఖాతాల్లో జమ చేశారు. 2020 వానాకాలంలో ఎకరానికి రూ. 4 వేల నుండి రూ. 5 వేలకు పెంచి రైతుబంధు పథకాన్ని అమలు చేస్తుంది. గత నాలుగేళ్లుగా రైతులు ప్రయోజనం పొందుతున్నారు. వ్యవసాయ పనులు ప్రారంభం కాగానే రైతుబంధు పైకానికై ఎదురు చూడడం పరిపాటిగా మారింది. ప్రస్తుతం రైతులు విత్తనాలను పూర్తి పైకాన్ని చెల్లించి కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం విత్తనాల మీద సబ్సిడీ ఎత్తివేయడంతో పూర్తి ధర చెల్లించి విత్తనాలు కొనుగోలు చేసుకోవాలంటే రైతులకు భారంగా పరిణమించింది. 4-5 ఎకరాలు ఉన్న రైతులు ముందుగా



## అమరుల త్యాగఫలమే..

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి

**మోత్కూర్, డిసెంబర్ 03 ప్రభాతవార్త :** అమరవీరు త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మూలమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ మలిదశ అమరుడు శ్రీకాంతచారి 13వ వర్ధంతి సందర్భంగా మోత్కూర్ మండలం పొడిచెడు గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన బారీ బహిరంగ సభలో మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఆశయాలతో ఎంతోమంది అమరుల త్యాగఫలంతో సాధిం చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వారి ఆశయాలను నెరవేర్చేవిధంగా సాగునీరు. తాగునీరు అందిస్తూ దండగ అన్న వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందన్నారు.



2లో...



2 లో..

శ్రీకాంతాచారికి నివాళ్లర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, తదితరులు

## దివ్యాంగుల సాధికారత కోసం సంక్షేమ కార్యక్రమాలు

**భువనగిరి, డిసెంబర్ 03 ప్రభాతవార్త :** దివ్యాంగుల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా మహిళా

## రైతుబంధు కోసం ఎదురుచూపు

**(మొదటి పేజీ తరువాయి..)**

పెట్టుబడి పెట్టి విత్తనాలు కొనుగోలు చేయాలంటే భారమవుతున్న నేపథ్యంలో సకాలంలో రైతుబంధు పైకం ఖాతాల్లో జమ అయితే కొంత మేరకు రైతులకు ఉపశమనం కలుగుతుంది. విత ్తనాలపై సబ్సిడీ ఎత్తివేయడంతో పాటు వ్యవసాయశాఖ ద్వారా అందజేసే యంత్ర పరికరాలపై కూడా సబ్సిడీ ఎత్తివేయడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి సబ్సిడీలు ఎత్తివేయడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క జీలుగు విత్తనాలు మాత్రం 30 శాతం సబ్సిడీపై అందజేస్తున్నారు. మిగిలినవి మాత్రం రైతులు పూర్తి ధర చెల్లించి కొనుగోలు చేసుకుంటునా ్నరు. రోజు రోజుకు వ్యవసాయం చేయడం భారమైన నేపథ్యంలో సబ్సిడీపై విత్తనాలు, యంత్ర పరికరాలను అందజేయాలని రైతులు కోరుతున్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో వ్యవసాయానికి స ్వస్తి పలికి ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. రైతుబంధు పైకం పథకాన్ని కూడా వెంటనే ఖాతాల్లో జమ చేయాలంటున్నారు.

## అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

**(మొదటి పేజీ తరువాయి..)**

గ్రామాల్లో ఉన్న వ్యవసాయ కూలీలు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేవారని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రాజెక్టులను నిర్మించుకుని పుట్టిన గడ్డను వెతుక్కుంటూ గ్రామాల్లోకి వలసలు వస్తున్నారని అన్నారు. గ్రామాలో ్ల నర్సరీ, ప్రకృతివనాలు, పల్లెప్రకృతి, క్రీడా ప్రాంగణం, పార్కులు, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసుకుని దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని, 300 టన్నుల వడ్లను ఎగుమతి చేస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని, పంజాబ్‌లాంటి రాష్ట్రాన్ని కూడా వ్యవసాయంలో తెలంగాణ రా ష్ట్రం మరిపించిందని ఆయన కొనియాడారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ మాట్లాడుతూ ప్రేమ పల్లె పొడిచెడు ముద్దుబిడ్డ శ్రీకాంతచారి మరణత్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రానికి పునాధిగా నిలిచిందని, తెచ్చుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందని అన్నారు. టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజి చైర్మన్ మందుల సామెల్, మోత్కూర్, అడ్డగూడూర్ జెడ్పిటిసిలు గోరిపల్లి శారద సంతోష్‌రెడ్డి, జ్యోతిరాములు, అడ్డగూడూర్, మోత్కూర్ ఎంపిపిలు రచ్చ కల్పన లక్ష్మి నర్సింహారెడ్డి, అంజయ్య, శ్రీకాంతచారి తల్లి కాసోజు శంకరమ్మ, మార్కెట్ కమిటి చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, కొండా సోంమల్లు, వైస్ ఎంపిపి బుషిపాక లక్ష్మి, సర్పంచ్ పేలపూడి మదు, మహిళా నాయకురాల్లు దబ్బెటి శైలజ, మల్లం అనిత, కట్ట జ్యోతి, మంజూల, వెంకటేశ్వర్లు, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సాధికారత కోసం సంక్షేమ కార్యక్రమాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో కలెక్టరేట్‌లోని సమావేశ మంధిరంలో వేడుక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సాధికారత కోసం విద్య, ఉపాధి, ఆరోగ్య, భద్రత మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని, వారి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. శనివారం నుండి మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి దివ్యాంగులకు ప్రత్యేక శాఖలు వేరు చేసి స్వతంత్ర శాఖను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు. ప్రతే ్యక శాఖ ఏర్పాటుతో వారి సమస్యలు ఇంకా త్వరగా పూర్వవుతాయని తెలిపారు. అంగవైకల్యం ఉన్నంతమాత్రాన దివ్యాంగు ఏ విషయంలో తక్కువ కాదని దివ్యాంగులు నిత్య చైతన్యవంతులుగా ఉండేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలో 11 చైల్డ్‌కేర్ సెంటర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, సదరం దృవీకరణ పత్రాలు సకాలంలో అందించి దివ్యాంగులు ప్రభుత్వ పథకాలు పొందే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కల్పించిన దివ్యాంగుల రిజర్వేషన్‌లు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో 35 మంది కాళ్లులేని దివా ్యంగులకు రూ.35 వేలు ఖరీదు గల 35 బ్యాటరీచైర్స్, 22 మందికి చెవిటి విషన్‌లు అందించడం జరిగిందని, కంటి పరీక్షలు నిర్వహించి కల్లద్దాలు, మందులు, అవసరమైన వారికి ఆపరేషన్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ర్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీల ద్వారా దివ్యాంగులకు 1 టైమ్ సెటిల్మెంట్ పద్దతిలో సమస్య పరిష్కరించనున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లలో దివ్యాంగులకు మొదటి ప్రధాన్యత, ధళితబంధులో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. తుర్కపల్లి మండలంలోని 78 ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్కులో దివ్యాంగులకు సబ్సిడీపై కేటాయిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ పమేల సత్పతి మాట్లాడుతూ దివ్యాంగుల సంరక్షణ చట్టం 2018 ద్వారా అనేక సంరక్షణ చర్యలు, సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వారు నిత్యజీవితంలో ఆత్మస్థైర్యంతో లక్ష్యాలను సాధించాలని 4 ప్రభుత్వ, 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో దివ్యాంగుల కోసం సైకియార్టిస్ట్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం 11 మందితో కూడిన కొత్త కమిటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భవిత దివ్యాంగ బాల బాలికలు ప్రదర్శించిన ఆట పాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో దివ్యాంగులకు ఆర్థిక పునరావాసం కింద 23 మందికి యునిట్ రుణ సౌకర్యం పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యు అడీషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపెందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటి చైర్మన్ టి.అనురాధ, జిల్లా వైదా ్యధికారి మల్లికార్జున్‌రావు, వివిద శాఖల అధికారులు కృష్ణవేణి, యాదయ్య, రమేష్, తిరుపతిరెడ్డి, మదుసూదన్‌రెడ్డి, స్వచ్ఛంద సంస్థ నిర్వహకురాలు సురేఖరెడ్డి, దివ్యాంగ సంక్షేమ కమిటి సభ్యులు డి.నర్సింహ, కెవి నర్సింహారెడ్డి, అశోక్, ఉపెందర్, జహంగీర్, శివకుమార్, కేతావత్ మురళి, ప్రకాష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దివా ్యంగుల దినోత్సవం సందర్భంగా న్యాయసేవ అదికార సంస్థ, జిల్లా వైద ్య శాఖ సంయుక్త ఆద్వర్యంలో దివ్యాంగులకు వైద్య శిభిరాన్ని నిర్వహించి వైద్య పరీక్షలు చేసి మందుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, మురళి, వివేకానంద, గాయత్రి, స్టాఫ్ నర్సులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టీయుడబ్ల్యుజే లక్ష్యం

**7న జరిగే ఖమ్మం నగర మహాసభను జయప్రదం చేయండి**

**టీయుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

*ఖమ్మం, డిసెంబర్ 3, ప్రభాతవార్త :*

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఏర్పడిన టీయుడబ్ల్యుజె (టీజెఎఫ్) మీడియా అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ సారధ్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్నారని టీయుడబ్ల్యుజె (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినాఆరయణ అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన ఖమ్మం నగర జర్నలిస్టుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఖమ్మంలోని 5నియోజకవర్గాల కమిటీల ఏర్పాటు అనంతరం జిల్లా మహాసభలను ఘనంగా



నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ నెల 7న ఖమ్మం నగర మహాసభలను టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మహాసభను జయప్రదం చేయాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. కరోనా బారిన పడిన జర్నలిస్టులకు ప్రభుత్వం, మీడియా అకాడమీ, యూనియన్ సహకారంతో కరోనా బాధితులకు యూనియనకు అతీతంగా సహాయం అందించామని, వివిధ కారణాలతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి అండగా నలిచిన ఘనత తమ సంఘందే అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నత కోసం నిరంతరం పాటుపడే టీయుడబ్ల్యుజెను ఆదరించాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ఈ నెల 7న జరిగే ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సన్నాహక సమావేశంలో యూని యన్ జిల్లా, నగర నాయకులు వెన్నబోయిన సాంబ శివరావు, చిర్రా రవి, రామ్‌శెట్టి విజేత, శెట్టి రజనీకాంత్, గుద్దేటి రమేష్‌బాబు, అమర వరపు కోటేశ్వరరావు, కొరకొ ప్పుల రాంబాబు, మందటి రమణ, రాఘవ, ముత్యాల కోటేశ్వ రరావు, నాగ రాజు, రాజేంద్ర పసాద్, కెవి, టీఎస్ చక్రవర్తి, జానీపాషా, భాస్కర్, జగదీష్, మోహన్, యాదగిరి, జక్కుల వెంకటరమణ, పిన్నెల్లి శ్రీనివాసరావు, పిన్ని సత్యనారాయణ, సంతోష్, ఉత్కంఠం శ్రీనివాస్, గోపి, పురు షోత్తం, వెంకటరెడ్డి, జీవన్‌రెడ్డి, పానకాలరావు, ఏర్పుల నాగేశ్వరరావు, మెట్రో నాగేశ్వరరావు ఉన్నారు.

## బుధవారం బోధన కార్యక్రమంతో సత్పలితాలు

**భువనగిరి, డిసెంబర్ 03 ప్రభాతవార్త :**

బుధవారం బోధన కార్యక్రమం ద్వారా సత్పలితాలు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాయలంలో పీపుల్స్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ మొబైల్ లైబ్రరీ వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 198 హైస్కూల్, పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్న పీపుల్స్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థను అభినందించారు. బుధవారం బోధన కార్యక్రమం ద్వారా తెలుగు, ఇంగ్లీష్, సైన్స్, గణితంలో ప్రత్యేక అబ్యాసన, బిగ్గరగా చదివించడం ద్వారా వారిలో పఠనా శక్తి పెంపొందించడం జరుగుతుందన్నారు. పీపుల్స్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వైస్ చైర్మన్ డి.అరవింద్ మాట్లాడుతూ 198 హైస్కూల్ పాఠశాలల్లో అన్ని రకాల మౌళిక వసతులు సమకూరుస్తున్నామని మొబైల్ లైబ్రరీ ద్వారా ప్రతీ పాఠశాలలో 2,3 రోజులు ఉండి విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంపొందించడం, మొబైల్ లైబ్రరీ ద్వారా అన్ని పాఠశాలలను కవర్ చేయడం జరుగుతుందన్నారు. పీపుల్స్ ఫర్ ఇండియా ఫౌండర్ పబ్బతి సూరజ్, స్పాన్సర్‌లు పబ్బతి, రొంగాని హిమబిందు తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి అండాలు, మండల విద్యాధికారి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ కార్యక్రమాలను మరింత వేగం పెంచాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఓటర్లు ఉన్నారని వివరించారు. నవంబర్ మాసంలోని 26,27 తేదీలలో జిల్లాలో చేపట్టిన స్పెషల్ కాంపెయిన్ డే సందర్భంగా ఫారం 6 ద్వారా కొత్తగా 1802 మంది ఓటరుగా నమోదు చేసుకున్నారని అలాగే ఓటర్ ఐ డి కి ఆధార్ లింకేజ్ 86.63 శాతం పూర్తి చేశామని మిగిలినవి త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నూతనకల్ మండలం బిక్కుమల్ల గ్రామంలోని పోలింగ్ కేంద్రం105, సూర్యాపేట పట్టణంలోని 103 పోలింగ్ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి ఓటర్ నమోదు ప్రక్రియను పరిశీలించి బి.యల్.ఓ లకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ లు సూర్యాపేట, రాజేంద్ర కుమార్, కోదాడ కిషోర్ కుమార్, హుజూర్ నగర్ వెంకా రెడ్డి, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు పద్మారావు, డి.టి. వేణు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును యువత సద్వినియోగం చేసుకోవాలి

**-తహాసీల్దార్ ఉషా శారద**

*పినపాక ప్రభాతవార్త:*




భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు కొత్తగా ఓటు నమోదు చేసుకునే హక్కును కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని యువతీ యువకులు నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తహాసీల్దార్ ఉషాశారద శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తహాసీల్దార్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ కార్యక్రమం-2023 కార్యక్రమాన్ని, బూత్ లెవెల్ ప్రత్యేక శిబిరాన్ని శనివారం పరిశీలించారు. అనంతరం తహాశీల్దార్ మాట్లాడుతూ.. డిసెంబర్ 8 వరకు నూతన ఓటరు నమోదుకు, తొలగింపు, వ్యక్తిగత వివరాల మార్పునకు భారత ఎన్నికల కమిషన్ అందుబాటులో ఉంటుంది అని అన్నారు. ఈ అవకాశాన్ని పౌరులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహాసీల్దార్ కార్యాలయ సిబ్బంది రమేష్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి గుంటూరు జిల్లాకు చెందిన తల్లపనేని వెంకటేశ్వర్లు, అనసూయ దంపతులు రూ.5వేలను దేవస్థాన అధికారులను అందజేశారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిదిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

# మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం: మల్లు లక్ష్మి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

దేశంలో మహిళలకు అనేక చట్టాలు ఉన్నప్పటికీ భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు ల క్ష్మి ఆరోపించారు. ఐద్వా ఆధ్వర్యంలో పట్టణంలోని మహిళా జూనియర్ కళాశాలలో మహిళలపై హింస - మానవ హక్కులు కాపాడుకుందాం, రక్షణ చర్యలు - ప్రభుత్వాల పాత్ర అనే అంశంపై పాలడుగు ప్రభావతి అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ దేశంలో 8 సంవత్సరాలుగా భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళలను రెండవ పౌరురాలుగా చూస్తున్నారని, విద్యార్థులను, మహిళలను ముక్కలు ముక్కలుగా నరికి వేసినప్పటికీ రక్షణ కల్పించడంలో, నిందితులను శిక్షించడంలో ఘోరంగా విఫలం చెందుతున్నారన్నారు. ఇటీవల జరిగిన అనేక సంఘటనలు ఇందుకు నిదర్శనాలన్నారు. ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి కఠినమైన శిక్షలు విధించడం లేదని, ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం, అశ్లీలత, నీలి చిత్రాలు, యూట్యూబ్ చానెళ్లపై నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడి తత్వం పెరిగిందని, ఇటీవల జరిగిన అనేక ఘటనలు యూట్యూబ్‌లో చూసి చేశామని నిర్లజ్జగా ఒప్పుకుంటున్నారని, ప్రభుత్వాలు ఇప్పటికైనా వాటిని నియంత్రించాలని డిమాండ్ చేశారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించకపోవడంతో కనీస మహిళ హక్కుల రక్షణ చట్టాల గురించి ఒక్క మాట కూడా మాట్లాడడం లేదని వెంటనే 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలు తమకు తాము రక్షణ కల్పించుకోవాలని అవసరమైతే తిరగబడాలని పిలుపునిచ్చారు. పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నప్పటికీ నేడు మనువాద భావజాలం కలిగిన ప్రభుత్వాల వలన చిన్నచూపు చూస్తున్నారన్నారు. కాలేజిల్లో సిసి కెమెరాలను వెంటనే ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, మహిళా లెక్చరర్లు విజయలక్ష్మి, రమాదేవి, లీలాదేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# చేపల పంపిణీతో మత్స్యసొసైటీలకు ఉపాధి

*నకిరేకల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*



మత్స్య సొసైటీ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం చందుపట్ల పెద్దచెరువులో చేప పిల్లలను వదిలిన గ్రామ ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మి వెంకన్న ఉచిత చేపపిల్లల పంపిణీ మూలంగా సొసైటీలో ఉన్నటువంటి నిరుపేద మత్స్యకారులకు జీవనోపాధి కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, సొసైటీ అధ్యక్షులు వడ్డేబోయిన యాదగిరి, ఉపాధ్యక్షులు గంగుల వీరయ్య, కార్యదర్శి మంగలిపల్లి వెంకటయ్య, డైరెక్టర్లు కందిరబోయిన శ్రీను, వడ్డేపోయిన సైదులు, మంగలిపెల్లి శంకర్, మంగిలిపెల్లి యాదయ్య, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*తుంగతుర్తి, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*



మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు తొలి అమరుడు శ్రీకాంతాచారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకాంతా వర్ధంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. రాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఉద్యమాన్ని రగిలించడానికి అగ్నికి ఆహుతై తన ప్రతి కణాన్ని విప్లవాగ్నికి అంకితం చేసి మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన వీరుడని, శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఎస్వై చారి, కటకం వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులు గుడిపాటి సైదులు, గుండగాని రాములు గౌడ్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, తునికి సాయిలు, దింగరి శ్రీనివాస్, గోపగాని రమేష్ గౌడ్, గునిగంటి సంతోష్ గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, ఎంపీటీసీ సృజనా పరమేష్, తడకమల్ల రవికుమార్, బొంకూరి వెంకటేష్, వీరబోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకాంత్‌చారి వర్ధంతి

*కట్టంగూర్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*



తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్‌చారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిఆర్ఎస్ యువజన విభాగం మండల నాయకులు పోగుల సాయికుమార్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలో శ్రీకాంత్‌చారి 13వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈకార్యక్రమంలో యువజన విభాగం నాయకులు భూపతి గణేష్, గూడపూరి శేఖర్, భూపతి శేఖర్, మాజీ వార్డుసభ్యులు బొల్లెద్దు లింగయ్య, బత్తిని సత్తయ్య, కాడింగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహా పడిపూజ

*ఆత్మకూర్ ఎస్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*



మండల కేంద్రం అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగింది. ఎటుపడి పూజ నిర్వహిస్తున్న స్వాములు ఆత్మకూరు ఎస్ మండల కేంద్రంలోని ములకలపల్లి మధు స్వామి ఇంట్లో మహాపడిపూజ మహో త్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం చేపట్టారు. అనంతరం అయ్యప్ప స్వామికి జలాదివాసం చేపట్టి పురవీధుల్లో రథోత్సవం కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు మహాపడిపూజు కార్యక్రమాన్ని గురుస్వామి ఆకుల రమణ నిర్వహించారు. కార్యక్రమంలో బోళ్ల శ్రీనివాస్ రెడ్డి బోళ్ల వెంకట్ రెడ్డి లింగారెడ్డి సత్యనారాయణ నర్సిరెడ్డి పగిళ్ల విజయ్ మాధవరెడ్డి రాములు అమరేందర్ రెడ్డి శివ మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ స్వామివారి మొక్కులు చెల్లించుకున్న భక్తజనులు

*యాదగిరిగుట్ట ,డిసెంబర్ 3, ప్రభాతవార్త*



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వ్రత పూజలు, మొక్కు కళ్యాణాల్లో, తలనీలాలు, జోడు సేవలు, బ్రహ్మోత్సవాలు ,సువర్ణ పుష్పార్చన ఇతర మొక్కులను భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని చెల్లించుకోగా దేవస్థానానికి వివిధ కైంకర్యాల ద్వారా 42 లక్షల 43 వేల 101 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ ఈవో గీత ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటసి బలరామ్

*కట్టంగూర్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*



మండలంలోని ఈదులూర్ గ్రామానికి చెందిన వంగూరి సైదులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో విషయం తెలుసుకున్న జడ్పీటిసి తరాల బలరామ్ శనివారం మృతుని ఇంటికి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. జడ్పీటిసి వెంట టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, నకిరేకల్ ఎఎంసి వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, టిఆర్ఎస్ నాయకులు గాజుల బుచ్చమ్మ, నకిరెకంటి నర్సింహ, ఇప్పలపల్లి శ్రీను, అంతటి శ్రీను, బొల్లెద్దు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల జ్యోతి యాత్రను జయప్రదం చేయండి

*చిట్యాల టౌన్,03,డిసెంబర్, ప్రభాతవార్త:*



తెలంగాణ రైతు సంఘం చిట్యాల మండల ఆధ్వర్యంలో కామ్రేడ్ లింగయ్య స్మారక భవన్‌లో శనివారం ఆల్‌ఇండియా35వ మహాసభల పోస్టర్‌ను కున్‌రెడ్డి నాగిరెడ్డి , కందాల ప్రమీలలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ మహాసభలు ఈ 13, 14 తేదీలలో కేరళ రాష్ట్రం త్రిసూర్‌లో జరుగనున్నట్లు తెలిపారు. ఈ సభలకు దేశంలోని రెండు ప్రాంతాల నుండి అమరవీరుల జ్యోతి యాత్ర బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శిఅవిశెట్టి శంకరయ్య, జిట్ట నాగేష్, సిఐటియు నాయకులు నారబోయిన శ్రీను, మండల నాయకులు పెద్దులు, లక్ష్మినారాయణ, జోగు లక్ష్మయ్య, కొంటి యాదయ్య, షీలా రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి ఆశయాలను సాధించాలి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి ఆశయాలను సాధించేందుకు తెలంగాణవాదులంతా పాటుపడాలని విశ్వ బ్రాహ్మణ మనుమయ యువజన సంఘం అధ్యక్షుడు పర్వతం అశోక్ అన్నారు. శనివారం గొల్లగూడలోని పిచ్చమ్మ వృద్దుల ఆశ్రమంలో శ్రీ కాంతాచారి 13వ వర్ధంతి సందర్భంగా వృద్దులకు దుప్పట్లు, దుస్తులు, బిస్కెట్లు, కాస్మోటిక్స్, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో నల్లగొండ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చొల్లేటి రమేష్, కాసోజు శంకరయ్య, ఉపాధ్యక్షుడు గుడుగోజు విజయ్, చిన్నోజు రాజు, మట్టోజు అర్జున్, నరసింహచారి, వెంకటాచారి, సలువోజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

*ఆలేరు టౌన్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ కేంద్రం లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని. 8 వ వార్డు కౌన్సిలర్ దాసి నాగలక్ష్మి, సంతోష్ అధ్యర్యంలో శనివారం దివ్యాంగుల విద్యార్థులకు టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఐఈ కోఆర్డినేషన్ జోసెఫ్. ఎంఈఓ లక్ష్మినారాయణ, జడ్పీహెస్ ప్రిన్సిపాల్. నారాయణ, మమత, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్. భారతమ్మ, భవిత కేంద్రం ఇన్చార్జ్ మీనా, శ్రీను, భరత్ నగర్ యూత్ నాయకులు బాసని ఉమాకాంత్, కటకం బాలరాజ్, అందే భరత్ కుమార్, కటకం రవి, ఎండీ . లతీఫ్, చింటూ, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు బాధ్యతలను పెంచింది..ప్రజలకు మెరుగైన సేవలందిస్తాం: డిఎస్‌పి

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

పోలీస్‌శాఖలో వినూత్నమార్పులతో రాష్ట్ర పోలీస్ అధికారి మహేందర్‌రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు ప్రజలకు చేరువయ్యేందుకు ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలు సత్ఫలిలు ఇస్తున్నాయని మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు అన్నారు. పట్టణంలోని 2వ పోలీస్‌స్టేషన్‌కు రాష్ట్రస్థాయి ఫంక్షనల్ వర్టికల్(సిఓఐ)లో ఉత్తమ ప్రతిభకనబరిచినందుకు గాను జిల్లాపోలీస్ అధికారి స్టేషన్‌లో వివిధ విభాగాల్లో ప్రజలకు అందుతున్న సేవలు ప్రజాభాగసామ్యంతో శాఖ పనితీరు మెరుగుపర్చడం తదితర అంశాలను పరిశీలించిన అనంతరం స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, బ్లూకట్స్, పోర్టల్‌కారు, సెక్షన్ ఇంచార్జి, స్టేషన్ రైటర్, సాంకేతిక విభాగం, ఫైవ్స్, ట్రాఫిక్ తదితర అంశాల్లో ఉత్తమ ప్రతిభకనబరిచినందుకు ఆయా విభాగాలను సమన్వయ పరుస్తూ సమర్ధంతంగా పనిచేయించినందుకు సిఐ నిగిడాల సురేష్, ఎఎస్ఐ పుట్టల వెంకటేశ్వర్లు, హెడ్‌కానిస్టేబుల్ షేక్ గఫార్, కానిస్టేబుళ్లు ఉపేందర్, నాగేశ్వర్‌రావు, నాగార్జున, రవికుమార్‌లను అభినందించి జ్ఞాపికలను అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా ట్రాఫిక్ నియంత్రణలో ఎస్ఐ కోటేష్ ప్రతిభకనబర్చడంతో జ్ఞాపికను అందజేశారు.



# చేతి వృత్తిదారులకు ప్రభుత్వం రాయితీలు ఇవ్వాలి

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 3 ప్రభాతవార్త*



కార్పోరేట్ జువెలరీ దుకాణాల ఏర్పాటుతో వృతిపరంగా వ్యాపారపరంగా తీవ్రంగా నష్టపోతున్నామని స్వర్ణకారులు శనివారం ఆందోళన చేపట్టారు. జువెలరీ ఓనర్స్ అసోసియేషన్ పట్టణ స్వర్ణకారుల సంఘం సభ్యులు సంయుక్తంగా ధర్నా చేసి ఆర్డీఓ కార్యాలయాధికారి రాధకు వినతిపత్రాన్ని అందజేశారు. చేతివృత్తులు నమ్ముకొని జీవించే స్వర్ణకారులకు ఉపాధి లేక రెండు నెలలో ఐదుగురు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. కార్పోరేట్ సంస్థలను నియంత్రించి చేతి వృత్తిదారులకు ప్రభుత్వం రాయితీలు ఇచ్చి ప్రోత్సాహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాజమానుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పెరికపాటి జగనాచారి, గుడిపాటి శ్రీనివాస్, మధుసూదన్, అబ్దుల్లా, స్వర్ణకారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మదనాచారి, అశోక్, బ్రహ్మచారితో పాటు ముప్పవరం శ్రీకాంత్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల జ్యోతియాత్రను విజయవంతం చేయాలి: మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

*మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*



అమరవీరుల జ్యోతియాత్రను విజయ వంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 13 నుండి 16 వరకు కేరళలోని త్రిసూర్లో అకిలభారత కిసాన్‌సభ 35 జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభలకు సాయుధ రైతాంగ పోరాటం జరిగిన ప్రాంతాల నుండి అమరవీరుల జ్యోతియాత్ర చేపడుతున్నామన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య గ్రామం కడివెండి నుండి త్రిసూర్ వరకు చేప దుతున్న యాత్ర ఈనెల 5న మిర్యాలగూడకు చేరు తుందన్నారు. నియోజవర్గ పరిధిలో రైతులు, ప్రజా తంత్రవాదులు, రైతాంగ ఉద్యమ సానుభూతిపరులు పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు , జగదీష్‌చంద్ర, రవినాయక్, గౌతమ్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వికలత్వంపై జాలి వద్దు..నైతిక మద్దతు ముద్దు

*త్రిపురారం, డిసెంబర్ 3 ప్రభాతవార్త*



సమాజంలో వికలాంగుల పట్ల జాలి చూపకుండా వారిలో ఉన్న సృజ నాత్మకతను అభిరుచులకు అనుగుణంగా వారి చేసే కార్యక్రమాలకు నైతిక మద్దతు ఇచ్చి ప్రోత్సాహించాలని జిల్లా పరిషత్ త్రిపురారం ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండల భవితకేంద్రంలో ప్రత్యేక అవసరాల గల దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం వారికి బహు మతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షణాభియాన్ కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. 6-18ఏళ్ల వయస్సు గల దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ఉండాలని, సమాజం తమపై చూపించే జాలిని సౌహృదయంతో స్వీరించి వారి చేయూత పొందేలా చూడాలన్నారు. ప్రతి మంగళవారం భవిత కేంద్రంలో ఫిజియోథెరపి శిక్షణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. అంతకు ముందుకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఈ ఆర్‌పిలు శ్రీనివాస్, ఎస్‌కె జానిపాషా, ఉపాధ్యాయులు నస్రీన్, అంగన్‌వాడీ టీచర్ మంగమ్మ విద్యార్థుల వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో నిందితుడు పరారీ

## -రెండు గంటల వ్యవధిలో అరెస్ట్ చేసిన పోలీసులు

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

గంజాయి కేసులో నిందితుడిని రిమాండ్ నిమిత్తం జడ్జి ఎదుట ప్రవేశపెట్టేందుకు తీసుకెళ్లగా పరారైన సంఘటన శుక్రవారం రాత్రి మిర్యాలగూడ పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. హైద్రాబాద్‌లోని వనస్థలిపురంకు చెందిన సాయికృష్ణ గతంలో గంజాయి కేసు నమోదై ఉంది. ఈ కేసులో పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేయగా సాయికృష్ణను శుక్రవారం ఉదయం హైద్రాబాద్‌లో టాస్క్‌ఫోర్స్ టీమ్ అదుపులోకి తీసుకొని మిర్యాలగూడ రూరల్ స్టేషన్‌లో పోలీసులకు అప్పగించింది. ఈ క్రమంలో నిందితుడిని జడ్జి ఎదుట హాజరు పరిచేందుకు తీసుకెళ్లగా పోలీసులను నమ్మించిన సాయికృష్ణ అక్కడి నుండి పరారయ్యాడు. తేరుకున్న డ్యూటీ పోలీసులు రెండు గంటల వ్యవధిలో ఏడుకొట్లతండా వద్ద సాయికృష్ణను అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపారు. అతనిపై పరారీ కేసు నమోదు చేసి శనివారం రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు.

# ఈకెవైసి ఆన్‌లైన్ నూరుశాతం నమోదు చేయాలి

## -మిర్యాలగూడ ఏడిఏ పోరెడ్డి నాగమణి

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*



పిఎం కిసాన్ పథకం కింద నగదు జమ కోసం నూరుశాతం రైతుల వివరాలు సేకరించి ఈకెవైసి ఆన్‌లైన్ పూర్తి చేయాలని మిర్యాలగూడ ఏడిఏ పోరెడ్డి నాగమణి అన్నారు. శనివారం స్థానిక రైతువేదిక కార్యాలయంలో డివిజన్‌స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ పిఎం లబ్ధి కోసం ఈకెవైసి చేసుకోవాల్సిన రైతులు అందరికి సమాచారం అందించి వెంటనే నమోదు చేసుకునేలా ప్రోత్సాహించాలని కోరారు. లేనిపక్షంలో 12వ విడత డబ్బులు సదరు రైతు ఖాతాలో జమ కావనే విషయం రైతులకు వివరించాలని, అదే విధంగా పంటల నమోదు కార్యక్రమాన్ని కూడా వెంటనే ప్రారం భించాలన్నారు. రైతు భీమా దరఖాస్తులు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఓ కళ్యాణ్ చక్రవర్తి, ఏఈఓలు సైదులు, రమేష్, షఫీ, స్వప్నరెడ్డి పాల్గొన్నారు.

# ఎన్‌ఎస్‌యుఐ అధ్వర్యంలో సంతకాల సేకరణ

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రకు మద్దతుగా శనివారం ఎం ఎస్‌యుఐ అధ్వర్యంలో మిర్యాలగూడలోని కళాశాల విద్యార్థుల నుండి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఆరీఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్‌లు మాట్లాడుతూ భారతదేశ ప్రజలు, విద్యార్థులు, యువత, రైతుల భవిష్యత్ కోసం దేశ ప్రజలంతా ఏకం కావాలని, రాహుల్ జోడోయాత్ర చేపట్టినట్లు పేర్కొ న్నారు. దేశ వ్యాప్తంగా జోడో యాత్రకు విశేష ఆదరణ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, దినేష్, పవన్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంటకు వెంటనే నీటిని విడుదల చేయాలి

## -రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*



సాగర్ ఎడమకాలువకు వెంటనే సాగు నీటి విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఈనెల 15వరకు నీటి విడుదల నిలిపివేస్తున్నట్లు ఎన్‌ఎస్‌పి అధికారులు ప్రకటించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కాల్వ చివరి భూములకు నీరందక అలస్యంగా నాట్లు సాగు చేశారని, ఇంకా కోతలు కోయాల్సి ఉందన్నారు. అంతే కాకుండా కొందరు యాసంగి పంటకు నారుమళ్లు సాగు చేస్తున్నారని, బోరుబావులు లేని రైతులు నష్టపోతారని, తక్షణమే నీటి విడుదల కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యం, శ్రీనివాస్, గోవింద్, శ్రీను, రామకృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తొలి ప్రాణత్యాగం చేసిన వీరుడు శ్రీకాంతాచారి: ఎమ్మెల్యే భాస్కర్

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి ఆశయాలు సాధించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం శ్రీకాంతాచారి 13వ వర్ధంతిని పురస్కరించుకొని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత యువత విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ సాగిన ప్రత్యేక ఉద్యమంలో తొలి ప్రాణత్యాగం చేసిన వీరుడు అని కొనియాడారు. అమరుల త్యాగ స్ఫూర్తి బంగారు తెలంగాణ కోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), నాయకులు మోసిన్‌అలీ, బాలాజీనాయక్, బాబయ్య, కరుణాకర్‌రెడ్డి, జావిద్, ఉదయభాస్కర్, రమేష్, మధు, సత్యం, ఎండి షోయబ్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



*వేములపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం లక్షలాదిమంది పేదలకు ఆపద సమయంలో ఆదుకుంటుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన పజ్జూరి వికాస్‌కుమార్ చల్లా చిలుకమ్మలు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.29వేలు, చల్లా చిలకమ్మకు మంజూరైన రూ.19వేలు చెక్కులను శనివారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు స్థానిక ఎంపిటిసి నంద్యాల శ్రీరామ్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## దివ్యాంగుల సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామి

*రామన్నపేట, డిసెంబరు3 ప్రభాతవార్త*

దివ్యాంగులు అంగవైకల్యంతో కుమిలిపోల్సిన అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులను అన్నిరకాలుగా ప్రోత్సహిస్తుందని సర్పంచి గోదాసు శిరీషపృథ్వీరాజ్ తెలిపారు. శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్యన్యూనతాభావాన్ని పక్కనపెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగువేస్తే సాధించలేనిది ఏమిలేదని, వైకల్యం అనేది ఒక చేదు సంఘటన మాత్రమేనని, ఈ విషయం పట్ల వారతం చైతన్యపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీలద్దారు ఆంజనేయులు, ఎం.ఈ.ఓ శ్రీధర్, సుమన్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



*చౌటుప్పల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం 22వ రోజు బీమనపల్లి దిలీప్-దివ్యాల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, తోర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, మేకల అనిల్, సవ్వోజు మల్లేశంచారి, గోశిక రాజేందర్, జిల్లా చంద్రం, ఐతగోని శ్రీను, దేశగోని రాజు, జోర్క నగేష్, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్, పాలకుర్ల వెంకటేశం తదితరులున్నారు.

## పెరటి కోళ్ల పెంపకానికి దరఖాస్తులు చేసుకోవాలి

*కోదాడ టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై పెరటి కోళ్లను పంపిణీ చేసేందుకు ఆసక్తి ఉన్న రైతులు ధరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ నాగేంద్రబాబు తెలిపారు. రెయిన్‌బో రకం కోళ్లను ప్రభుత్వం సబ్సిడీపై 25 కోడి పిల్లలను పంపిణీ చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క కోడిపిల్ల ధర రూ. 74 కాగా ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. రైతు వాటి ధనం రూ. 600 డిడి ద్వారా చెల్లించాలని సూచించారు

## ప్రభుత్వ గుర్తింపు ఉన్న విత్తనాలను కొనుగోలు చేయాలి



*మాడ్గులపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

ప్రభుత్వం గుర్తించిన, నమ్మకం ఉన్న విత్తనాల కంపెనీల వద్దనే నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని మాడ్గులపల్లి మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదనాయక్ సూచించారు. శనివారం మండలంలోని ధర్మాపురం గ్రామంలో రైతు మర్రి మహేష్ వ్యవసాయ క్షేత్రంలో ఉషా అగ్రి సీడ్స్, (కలకాండ్) ఆధ్వర్యంలో పుచ్చసాగుపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాగు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు విధి విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. కలకాండ్ రకం సీడ్స్ వాడటం వల్ల కాయలు ఏపుగా ఎదిగి అధిక దిగుబడి వచ్చి బహిరంగ మార్కెట్‌లో ఒక్కొక్క కాయను ఎనిమిదిన్నర రూపాయలకు విక్రయిస్తున్నట్లు రైతు మహేష్ తన అనుభవాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మండల వ్యవసాయాధికారి సుమన్‌రామన్, రైతన్న సీడ్స్ నిర్వాహకుడు జకటి సన్నీ, శ్రీనివాస్‌తో పాటు పరిసర ప్రాంతాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు సీజ్ కేసు నమోదు



*వేములపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను సీజ్ చేసి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన నిందితులపై కేసు నమోదు చేసినట్లు వేములపల్లి ఎస్ఐ ఎన్.శ్రీను తెలిపారు. విశ్వసనీయత సమాచారం మేరకు శనివారం తెల్లవారుజామున మండలంలోని కామేపల్లి సమీపంలోని వాగునుండి ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన వేములపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన ఉత్తేర్ల గోపి, శ్రీరాములు, అనంతుల వెంకన్నలతో పాటుగా మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన సిలివేరు ఆదినారాయణ, చేనగాని శ్రీనులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## బిజెపిని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి



*మాడ్గులపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రంలో భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బిజెపిని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని బిజెపి మిర్యాలగూడ అసెంబ్లీ ఇన్‌చార్జీ సాధినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని బిజెపి కారా ్యలయంలో ఆపార్టీ మండలాధ్యక్షుడు బొమ్మకంటి నర్సింహగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బూత్‌సా ్థయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను కార్యకర్తలకు వివరించారు. ఈ సమావేశంలో బిజెపి మిర్యాలగూడ అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, మండల ఇన్‌చార్జీ పోరెడ్డి సురేందర్‌రెడ్డి, మండల ఉపాధ్యాక్షుడు ఏర్పుల వెంకటయ్య, ఓబిసిమోర్చా జిల్లా ఉపాధ్యాక్షుడు ఉయ్యాల నర్సింహగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల జాన్‌రెడ్డి, గంటేకంప జానయ్య, దారమళ్ల నాగరాజు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల్లో దైవాన్ని చూడాలిః ఎంపీపీ



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 03:*

దివ్యాంగుల్లో దైవాన్ని చూడాలని వారి అభివృద్ధికి చేయూతనివ్వాలని అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం అన్నారు. శనివారం అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా పీఆర్‌టీయు నాయకులు మందా సైదులురావుగౌతమ్ అధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల అత్మీయ సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు అత్మగౌరవంతో, అభివృద్ధి చెందేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా వినూత్న పథకాలను అమలు చేస్తూ వారి సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. అనంతరం ఎంపీపీ సుమతిపురుషోత్తం దివ్యాంగులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో చల్మారెడ్డిగూడెం ఎంపీటీసీ రావుల రాంబాబు, సర్పంచ్ కేతావత్ చంద్రకళ కిరణ్, నామిరెడ్డి సులోచన, వీరాసింగ్, యడవల్లి రాంబాబు, మెగావత్ మంగ్యా, నాగమల్లిక, మల్లీఖార్జున్‌రావు, రమేష్, రవీందర్, శంకర్, రజియాబేగం, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమానికి ఊపిరిపోసిన ధీశాలి శ్రీకాంతాచారి



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 03:*

తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసిన ధీశాలి కాసోజు శ్రీకాంతచారి అని తెలంగాణ మలిదశ ఉద్యమారుడు వర్ర వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం శ్రీకాంతాచారి 13వ వర్ధంతి సందరర్భంగా హాలియాలోనని తెలంగాణ అమరవీరుల స్థూపం శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లడుతూ తెలంగాణ అస్తిత్వంలో శ్రీకాంతాచారి అమరత్వం చెరగని ముద్ర వేసిందన్నారు. కార్యక్రమంలో హాలియా కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటాచారి, కాళోజు ఎల్లయ్య, చౌడోజు రాజయ్యచారి, నాగార్జున, బ్రహ్మచారి, కొండలాచారి, ఇండ్ల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు. బీసీ యువజన సంఘం అధ్వర్యంలోః కాసోజు శ్రీకాంతాచారి 13వ వర్ధంతిని బీసీ యువజనన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల అంజనేయులుయాదవ్ అధ్వర్యంలో హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు మోర మధు, జోగు రమేష్, పిల్లి వెంకటేశ్వర్లు, ఓరోజు శ్రీనివాసచారి, గణురరం శంకర్, మేకల శివ, గీతా, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు మార్కెట్ చైర్మన్ అవకాశం కల్పించాలి



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 03:*

హాలియా మార్కెట్ చైర్మన్‌ను ఉద్యమార రులకు అవకాశం క ల్పించాలని తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు వర్ర వెంక ట్‌రెడ్డి గంగా భవానిలు శనివారం కాసోజు శ్రీకాంతాచారి స్వగ్రామం పొడిచెడుకు విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంతకండ్ల జగదీశ్‌రెడ్డిని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో తాను ఎన్నో పోరాటాలు చేయడం ద్వారా అనేక కేసులు పెట్టి రౌడీ షీటర్‌గా కూడా నమోదు చేశారని, నేటికి కోర్టుల చుట్టు తిరుగుతున్నామని ఉద్యమకారులకు నామినెట్ పదవి అయిన హాలియా మార్కెట్ చైర్మన్ పదవిని ఇవ్వాలని వారు విన్నవించారు.

# దివ్యాంగులకు నిత్యాసర సరుకుల అందజేత



***చౌటుప్పల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త***

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా వారి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ఇ.శ్రీధర్ జ్ఞాపకార్థం డా॥ ప్రశాంతి వికలాంగులకు సమకూర్చిన నిత్యవసర సరుకులు పోలీస్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, కామంచి రాజలింగం, క్లబ్ అధ్యక్షులు కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి, మొగుదాల రమేష్‌గౌడ్, నాంపల్లి రమేష్, ఉప్పు ఆంజనేయులు, అతహార్‌పాషా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, కామిశెట్టి భాస్కర్‌గుప్తా, చంద్రశేఖర్, చిలివేరు మంగయ్య, మేలు నరి ్సంహా, సూరోజు సత్యనారాయణ, పోలోజు రాజు, శ్రీనివాసచారి, కత్తుల బాలక్రిష్ణ తదితరులున్నారు.

భవిత కేంద్రంలో..

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలకు తెలంగాణ సమగ్ర శిక్ష సహిత విద్యా కో–ఆర్డినేటర్ బి.రాములు హాజరై దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. పూర్తి దివ్యాంగులుగా ఉంటూ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కుంట నరేష్, వేణులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఇపిఆర్‌లు మారుపాక భాస్కర్, బి.రామచంద్రు, ఫిజియోథెరపిస్టు జి.రమేష్, సిజివి ఇందిర, ఎల్‌డిఎ జ్యోతి, ఎంఐఎస్ కో–ఆర్డినేటర్ బి.కిషోర్ తదితరులున్నారు.

## పాలియోటీవ్ కేర్ సెంటర్‌ను సందర్శించిన స్వీడన్, దక్షిణాఫ్రికా దేశాల వైద్యులు



***చౌటుప్పల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త***

చౌటుప్పల్‌లోని పాలియేటీవ్ కేర్ సెంటర్‌ను శనివారం స్వీడన్, దక్షిణాఫ్రికా దేశాల నుంచి వైద్యులు, తెలంగాణలోని నిర్మల్, కామారెడ్డి, ములుగు, సిరిసిల్ల, కరీంనగర్, ఆసిఫాబాద్, సూర్యాపేట, రంగారెడ్డి, పుట్టపర్తి జిల్లాల నుంచి మెడికల్ ఆఫీసర్లు, సా ్టఫ్ నర్సులు సందర ్శంచారు. పాలియోటీవ్ కేర్‌లో అందిస్తున్న వైద్య సేవలను వైద్యులు డా॥కాంటం రాజును అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న సేవల పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేర్ ఇంచార్జ్ డా॥చింత ్కింది కాటంరాజు, ఫిజియోథెరఫిస్టు నవీన్‌రెడ్డి, స్వేతా, చైతన్య, నిరోష తదితరులున్నారు.

# స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన




***చౌటుప్పల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త***

కార్పోరేట్ జ్యూవెలర్స్ షాపుల మూలంగా ఉపాధిని కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూతను అందించాలని కోరుతూ విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై ప్రదర్శన నిర్వహించిన అనంతరం ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్లకు వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులకు రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా తీవ్ర అన్యాయం జరుగుతుంద న్నారు. స ్వర్ణకారుల మనుగడ దెబ్బతీసే విధంగా కార్పోరేట్ తరహాలో నూతనంగా జూయవలరీ షోరూంలు విరివిగా ఏర్పాటు చేయడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. మండలంలో జ్యూవలరీ షాపుల ఏర్పాటు చేయు సందర్భంలో స్థానిక స్వర్ణకార సంఘం అనుమతి తీసుకున్న తర్వాతనే మున్సిపల్ పర్మిషన్ మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యమ్రకంలో దాసోజు భిక్షమాచారి, చొల్లేటి లక్ష్మీనారాయణ, కందుకూరి కిషోర్, ముటుకుల్లోజు శ్రావణ్, కూరేళ్ల రామాచారి, మల్లికార్జున్, పాండు, రాము, శ్రీనివాసచారి, గోవర్ధన్‌చారి, సంపూర్ణచారి, నర్సింహాచారి, వెంకటేశం, కృష్ణ, వెంకటాచారి, అజయ్, సందీప్, పాండురంగాచారి, భిక్షమాచారి, రాంబాబుచారి తదితరులున్నారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేత



***సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త***

సంస్థాన్‌నారాయణపురం మండలం కంకణాలగూడెంకు చెందిన చిన్నపాక లక్ష్మయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన ఎల్‌ఓసి రూ.2 లక్షల చెక్కును శనివారం ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిమిర్యాల సర్పంచు దోనూరి జైపాల్‌రెడ్డి, ఎంపిటిసి దోనూరి శ్రావణి, సింగిల్‌విండో చైర్మన్ జక్కడి జంగారెడ్డి తదితరులున్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

***కోదాడ రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త***

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక స్వచ్ఛంధ సేవా సంస్థలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల దినోత్సవ వేడుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా వారికి పెద్ద పీట వేస్తుందన్నారు. నెలకు రూ. 3016 పెన్షన్‌తో పాటు అర్హత కలిగి, అవసరమైన వారికి రాయితీలు కల్పించడంతో పాటు బ్యాటరీ సైకిల్, ఇతర పరికరాలు అందిస్తున్నామన్నారు. అనంతరం చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా సంస్థ నిర్వాహకులను అభినందించారు. దివ్యాంగుల ఆశ్రమానికి ప్రభుత్వం నుండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శనగల



జగన్‌మోహన్‌రావు, కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్, టిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, తొగరు రమేష్, కొండా సైదయ్య, ఖదీర్‌పాషా, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## వికలాంగ కూలీకి ఘన సన్మానము



***సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త***

జుప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అత్యధిక పనిదినాలు చేసినందుకు గాను మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన వికలంగ కూలీ వై.యాదగిరి, పంచాయతీ కార్యదర్శి బి.చంద్రశేఖర్, మండల కంప్యూటర్ ఆపరేటర్ వి.రమేష్‌లను అభినందిస్తూ జిలా ్ల కలెక్టర్ పమేలా సత్పతి ప్రశంసా పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, దీపక్ తివారీ, డిఆర్‌డిఎ పిడి మందడి ఉపేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## కిట్స్‌లో టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు

***కోదాడ రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త***

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్, హిందుస్థాన్ కోకా కోలా బేవరేజ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విద్యార్థినిలకు క్యాంపస్ టు కార్పోరేట్ కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. టాస్క్ నిపుణులు కె. భోదిసత్వ విద్యార్థినిలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించుకునేందుకు స్కిల్స్ పెంచుకునేందుకు అవసరమైన మెళకువలను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థినిలు బిటెక్ మూడవ ఏడాది నుండే కళాశాలలో

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

***కోదాడ టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త***

ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని చెరువు కట్ట వద్ద గుట్టపై నిర్మిస్తున్న లింగమంతుల స్వామి దేవాలయం వద్ద ఏచర్ల ముత్యాలమ్మ ఆలయ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలకు ధాన ధర్మాలు చేయడం మహాభాగ్యం అన్నారు. ఆలయాలు సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలన్నారు. సమాజంలో మానవ సంబంధాలు, నైతిక విలువలు ఆలయాల పరిరక్షణతోనే పె ంపొందుతాయన్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని



ఆయన తెలిపారు. దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆయన ఆకాంక్షించారు. లింగమంతుల స్వామి ఆలయ నిర్మాణంలో దాతలు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కత్రం పుల్లారెడ్డి, శివాజిరెడ్డి, సీతారాంరెడ్డి, జ్ఞానేందర్‌రెడ్డి, కత్రం సత్యనారాయణరెడ్డి, బాపూజిరెడ్డి, చందు నాగేశ్వరరావు, కందుల చంద్రశేఖర్, కందుల కోటేశ్వరరావు, గుండెల సూర్యనారాయణ, జ్యోతి శ్రీనివాస్, వంటిపులి రమా శ్రీనివాస్, ఖదీర్‌పాషా, ఖాజా, మేదర లలిత, యాదగిరి, సాధిఖ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి మృతి

*అరవపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*



మనస్థాపంతో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. అరవపల్లి ఎస్సై అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట మండల పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన కోనేటి మహేష్ వయసు 23 సంవత్సరాలు.గత నాలుగు సంవత్సరాలుగా ఒక అమ్మాయిని ప్రేమించిన ప్రేమించాడని, గత కొంతకాలంగా ఇద్దరి మధ్య మనస్పర్థలు కారణంగా ఆ అమ్మాయి తనతో మాట్లాడటం లేదని శుక్రవారం మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో విధులు నిర్వహిస్తున్న అమ్మాయి వద్దకు వచ్చి అమ్మాయితో మాట్లాడడానికి ప్రయత్నించగా ఆమె నిరాకరించడంతో మనస్థాపానికి గురైన మహేష్ తనతో తెచ్చుకున్న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మృతుని తండ్రి కోనేటి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఓటరు నమోదు కేంద్రాల పరిశీలన

*నూతనకల్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవడం కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కేంద్రాలను రూరల్ అబ్జర్వర్ బాలమయదేవి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జమీరుద్దీన్, డిటి శ్రీధర్, ఆర్ ఐ సుప్రజ పోలింగ్ కేంద్రాల నిర్వహకులు తదితరులు ఉన్నారు.

## వృత్తి నైపుణ్యా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

*నూతనకల్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు వృత్తి నైపుణ్యా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జాతీయ భవన నిర్మాణ అకాడమీ శిక్షణ అధికారి కర్నాసాగర్ సూచించారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంటలో నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్ఎసి ఆధ్వర్యంలో తెలంగాణ భవన ,ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం సహకారంతో నిర్వహించే ఈ శిక్షణ తరగతులు 15 రోజులు కొనసాగుతాయని రోజుకు 300 చొప్పున శిక్షణ అనంతరం 4500 కూలీలకు ఖాతాలో జమ అవుతాయని ఇట్టి అవకాశాన్ని అర్హులున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన కార్మికులు బత్తుల తిరుమలేష్ తొట్ల రాంబాబు ఇరుగు శీను, ఉప్పునూతల కృష్ణ, పులుసు రాధాకృష్ణ, కుసు సైదులు , తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదరించాలి

*మోతె, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*



దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఉపాధ్యాయురాలు లక్ష్మీకామేశ్వరి, ప్రధానోపాధ్యాయుడు తిరుమల్ రెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులను సమాజంలో చిన్న చూపు చూడకుండా ప్రతి ఒక్కరూ సాటి మనిషిగా ఆదరించాలని, దివ్యాంగులు ఎన్నో రంగాలలో రాణిస్తున్నారని వారికి సహాయం చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు జి. రవికుమార్, రమణ, అంగన్వాడి సూపర్వైజర్ సుజాత, మల్లీశ్వరి, ఎంఆర్సి సిబ్బంది నవీన్, రవీందర్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనను చూసి టిఆర్ఎస్ పార్టీలో చేరికలు

### ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

*దేవరకొండ, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరడానికి చాలామంది ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు, శనివారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చింతపల్లి మండలం తిదేడు గ్రామానికి చెందిన 5 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు, వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు , కార్యకర్తలు టిఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు, టిఆర్ ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణ నిబద్ధతతో నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో



దేవరకొండ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షుడు శిరం దాస్ కృష్ణయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధన చారి, ప్రధాన కార్యదర్శి మాధగోని కృష్ణ గౌడ్, తెరాస నాయకులు బాలు, శేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, శ్రీను యాదవ్, పాపయ్య, బుచ్చిరెడ్డి, ఆంజనేయులు, పర్వతాలు, జగదీష్, సోమలింగం, శ్రీశైలం పాల్గొన్నారు,

# లిక్కర్ స్కాంలో ఇరుక్కుని కేసీఆర్ కు తలవంపులు తెచ్చిన కవిత

### టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డ కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కామ్ లో ఇరుక్కుని తండ్రి అయిన ముఖ్యమంత్రి కేసీఆర్ తలదించుకునేలా చేసిందని, ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత అనుచరులు కవిత పేరుతో రియల్ ఎస్టేట్ మాఫియా చేస్తున్నారని టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శనివారం యాదగిరిగుట్ట లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు .2001 సంవత్సరంలో తాను కెసిఆర్ వెంట ఉండి ఉద్యమంలో విశేషమైన ప్రముఖ పాత్ర వహించినట్లు కానీ ప్రస్తుతం టిఆర్ఎస్ లో ఎవరు కనిపించడం లేదని అప్పట్లో ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రయత్నించిన ద్రోహులు ముఖ్యమంత్రి కెసిఆర్ ,కేటీఆర్, కవిత పంతన చేరారని విమర్శించారు. త్యాగధనుల పునాదులపై కల్వకుంట్ల కుటుంబం పాలన చేస్తోందని కాగా త్యాగాలు చేసిన వారు పోరాటాలు చేసి కష్టనష్టాలు పడ్డవారు ఎవరు



టిఆర్ఎస్ లో సరిగా లేకపోవడం బాధాకరమన్నారు. మలిదశ ఉద్యమంలో మొదటి అమరుడు శ్రీకాంతాచారి మరణించి 13 సంవత్సరాలు అయిందని శ్రీకాంతాచారి తో పాటు అనేకమంది తనలాంటి వారు కూడా పోరాటాలు చేశామని గుర్తు చేశారు. ఉద్యమంలో పాల్గొన్న వారు కనుమరుగై ఆనిచి వేసినవారు అధికార పెత్తనం చెలాయిస్తున్నారని బాధపడ్డారు. విద్యావంతురాలు అయిన కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కామ్ లో ఇరుక్కోవడం బాధాకరమని తెలంగాణ రాష్ట్రానికి తలవంతులు తెచ్చే విధంగా ఉందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ మాఫియా ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తోందని వందల కోట్లు ఎలా సంపాదించారో చెబితే అదే బాటలో ఆలేరు ప్రజలు వెళతారని పట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ కోరారు. మరో అగ్రిగోల్డ్ మాఫియా మాదిరిగా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ మాఫియా నడుస్తోందన్నారు. ఈ డి, ఐ టి, గవర్నర్, సిబిఐ, ముఖ్యమంత్రి ఇతర అధికారులకు ఆలేరు లోని అక్రమాలపై ఎమ్మెల్యే గొంగిడి సునీత ఇతర నాయకులు చేసిన రియల్ ఎస్టేట్ మాఫియా పై పూర్తి వివరాలు సేకరించి ఫిర్యాదు చేసి చర్యలకు విన్నవించుకోనున్నట్లు ఆయన చెప్పారు .ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, కవిత కుటుంబ సభ్యులతో గతంలో ఉన్న సాన్నిత్యాన్ని ఆయన గుర్తు చేస్తూ ఇప్పటికీ తాను కేసీఆర్ అభిమానినేనని కానీ ఆయనకు తలవంతులు తెచ్చే విధంగా ఆలేరు నియోజకవర్గంలో పాలన సాగుతోందని వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. తప్పు చేసిన వారిని ఆ లక్ష్మీనరసింహస్వామి వారు ఎన్నటికీ క్షమించబోదని, శిక్ష తప్పదని ఆయన జోస్యం చెప్పారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రజల ప్రాంత సమస్యలపై తాను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ చెప్పారు.

# గుంతలమైయంగా మారిన బీటి రోడ్డు

### ఇబ్బందులు పడుతున్న వాహదారులు, విద్యార్థులు పట్టించుకోని సంబంధిత అధికారులు



*పెన్‌పహాడ్ డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రహదారులను నిర్మించడంలో కొంత వరకు అలసత్వం వహిస్తుండగా గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన బిటి రోడ్లు సంబందిత అధికారులు పాటించుకోకపోవడంతో గుంతల మయంగా మారి ప్రయాణికులు,వాహదారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అదేకోవకు చెందిన బీటీ రోడ్డు గుంతల మయంగా మారిన దుస్థితి మండల పరిధిలోని అనంతారం నుండి అనాజిపురం వైపు వెళ్లే రహదారిపై నేకొంది సుమారు 5కిలోమీటర్లు మేర విస్తరించి ఉండగా ఈ రహదారిపై ప్రతి రోజు ఆదర్శ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వాహదారులు ఆర్టీసీ బస్సు లో వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బిటి రోడ్డువేసిన కాంట్రాక్టర్లు నాణ్యతతో వేయకపోవడంతో వేసిన కొద్ది రోజులకే గుంతల మయంగా మారడం విశేషం ఈ దారి వెంట వెళుతున్న వాహదారులు ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా అనేకం చోటుచేసుకున్నాయి. ఇప్పటికైనా ఈ బిటి రోడ్డును మంత్రి సహకారంతో ఇటీవల ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు విడుదల చేసిన 45 కోట్ల నిధుల నుండి ఈ బిటి రోడ్డుకు నిధులు కేటాయించి తిరిగి బిటి రోడ్డు నిర్మించి వాహదారుల, విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని ప్రయాణికులు,స్థానికులు కోరుతున్నారు.

## జంగయ్య మృతి పార్టీకి తీరనిలోటు

### ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

*దేవరకొండ, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన నరమోని జంగయ్య మృతి పార్టీకి తీరని లోటని , బాధాకరమని ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు, శనివారం జంగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు, అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు, ఆయన వెంట రైతుబంధు అధ్యక్షుడు శిరం దాస్ కృష్ణయ్య, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, సర్పంచ్ రేపాని ఇద్దయ్య, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు ఉన్నారు,



# పల్లెప్రగతి,ఉపాధిహామీ పనులపై సమీక్ష

*నల్లగొండ కలెక్టరేట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

జిల్లాలోని గ్రామపంచాయతీలో పల్లె ప్రగతి, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా పూర్తి చేసేందుకి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో డివిజనల్ పంచాయతీ అధికారులు, ఏపిడిలు, ఎంపిడివోలు ,ఎంపిఓ.లు, ఏపిఓ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పల్లె ప్రగతి, మహాత్మాగాంధీ, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ప్రగతి, బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు, నేషనల్ పంచాయతీ అవార్డులు, ఆస్తిపన్ను చెల్లింపు తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూశాఖ సహకారంతో స్థలసమస్య ఉన్న చోట స్థలంను గుర్తించి తెలంగాణ క్రీడా ప్రాంగణాలను పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా నిర్దేశించిన విధంగా మండలం లో బృహత్ పల్లె ప్రకృతి వనం లు





ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల విద్యుత్ వినియోగం చార్జీ లు, ట్రాక్టర్ రుణ బకాయిలు బకాయిలు వెంటనే చెల్లించాలని కూడా తెలిపారు.గ్రామ పంచాయతీ లో అస్తి పన్ను వసూలుపై దృష్టి కేంద్రీకరించాలని ఆమె అన్నారు. ప్రతి జి.పి.లో నిర్మించిన కంపోస్ట్ షెడ్ లను వినియోగంలోకి తీసుకొచ్చి సేకరించిన చెత్త నుండి ఎరువులను తయారు చేసి గ్రామపంచాయతీ ఆదా యాన్ని పెంపొం దించు కోవాలని ఆమె తెలిపారు. టాయి లెట్లు నిర్మించుకున్న సింగిల్ పిట్ ఉన్న లబ్ధిదారులను చైతన్య పరిచి రెట్రో ఫిట్టింగ్ ట్విన్ టాయిలెట్ నిర్మాణం చేసేందుకు అవగాహన కలిగించా లన్నారు. గ్రామ పంచాయతీ అవార్డ్లకు సంబంధించి జి.పి వారిగా గ్రామస్థాయి, మండల స్థాయి అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సమాచారము అప్లోడ్ చేయడం జరిగి ందని అధికారులు సమావేశం లో వివరించారు. ఈసమావేశంలో జడ్పిసిఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి ,డిఆర్‌డిఓ కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్ శిక్షణ దరఖాస్తులు ఆహ్వానం

*నల్లగొండ కలెక్టరేట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని తెలంగాణలోనే మొట్టమొదటి ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రైనింగ్, రీసర్చ్ సెంటర్‌లో ఉచిత హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్ శిక్షణ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఆర్ ప్రిన్సిపల్ నుజుమ్ తెలిపారు. ఈమేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. లైట్ మోటార్ వెహికిల్ లైసెన్స్ 1 సం. పూర్తయివున్న అభ్యర్థులకు హెవీ మోటార్ వెహికిల్ (హెచ్ఎంవి) శిక్షణకు అర్హులని ప్రిన్సిపల్ చెప్పారు. పురుష అభ్యర్థులు కనీసం 10వ తరగతి పాసై 160 సెంటి మీటర్ల పైగా ఎత్తుఉండి, 22 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని పేర్కొన్నారు. ఆధార్‌లో చిరునామా తెలంగాణకు చెంది ఉండాలన్నారు. అభ్యర్థులకు 30 రోజుల పాటు మండేపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రైనింగ్, రీసర్చ్ సెంటర్ ( ఐటిడిఆర్) లో నిపుణులైన డ్రైవర్‌లచే అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన శిక్షణ అందిస్తారని చెప్పారు.శిక్షణలో ప్రవేశం పొందగోరు వారు అడ్మిషన్ కోసం హెచ్ఎంవి ఎల్ఎల్ఆర్ బుక్ చేసుకొని తీసుకురావాలన్నారు. వీటితో పాటు 10 వ తరగతి సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డు, 4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తమ వెంట తెచ్చుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. అభ్యర్థులకు ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే మొబైల్ నెంబర్ 8985431720 లో సంప్రదించాలని చెప్పారు. తెలంగాణలోని ఔత్సాహిక లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్‌లో ఈఅవకాశంను సద్వినియోగం చేసుకోవాలనీ ప్రిన్సిపల్ కోరారు.

# పది'కి సన్నద్ధం

**'నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కార్యాచరణ**

**ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు**

**చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ**

*శాలిగౌరారం, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

2022-23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి వార్షిక ఫలితాలు మెరుగుపరిచేందుకు రాష్ట్ర విద్యాశాఖ కృషి చేస్తుంది. 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా దాదాపు 90 రోజుల పాటు ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. డిసెంబర్ 1వ తేదీ నుండి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నది. ఉపాధ్యాయులు విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా నైపుణ్యాన్ని పెంచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఉత్తమ ఫలితాలతో పాటు అత్యధిక మార్కులు సాధించేలా తరగతులు భోదిస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద పెట్టి పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. డిసెంబర్ నెలాఖరు నాటికి పాఠ్యాంశాల భోదన పూర్తి చేయాల్సి ఉంటుంది కానీ ఇప్పటి వరకు సగం సిలబస్ కూడా పూర్తి కాని పరిస్థితి నెలకొంది. గత విద్యా సంవత్సరంలో వెల్లడి ంచిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా 3వ స్థానంలో ఉండగా శాలిగౌరారం మండలం 97 శాతం ఉత్తీర్ణత సాధించింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 1వ తేదీ నుండి ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు సాయంత్రం 4 ':45 గంటల నుండి 5:45 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. రోజుకో సబ్జెక్టులో ప్రత్యేక తరగతులు తీసు కుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం మెరుగైన ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో విద్యార్థులకు ప్రాజెక్టు వర్క్, రోజు వారీ టెస్టులు నిర్వహిస్తున్నారు. సబ్జెక్టుల వారీగా గ్రాండ్ టెస్టులు స్లిప్ టెస్టులు, ఇక మార్చిలోప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. పాఠశాల, కెజిబివి పాఠశాలలు ఉండగా మొత్తం 293 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 144 మంది విద్యార్థులు, 149 మంది విద్యార్థినిలు మార్చిలో జరగ బోయే వార్షిక పరీక్షలు రాయబోతున్నారు. వారిలో మానసిక స్థైర్యాన్ని నింపుతూ సక్సెస్ సాధించేలా ఉపాధ్యాయులు సన్నద్ధం చేస్తున్నారు.

**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి:**

**నాగయ్య, మండల విద్యాధికారి**

రాష్ట్ర విద్యాశాఖ ఈ నెల 1వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఉదయం, సాయంత్రం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. నూరు శాతం ఫలితాలు సాధించే లక్ష్యంతో ముందుకెళ్తున్నాము. పకడ్బందీగా తరగతులు నిర్వహిస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. సబ్జెక్టుల వారీగా అనుమానాలను నివృతి చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. సిలబస్ ప్రకారం భోదన చేపట్టి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నాం.

**సందేహాలను నివృతి చేసుకుంటున్నాం: భూపతి రమ్యశ్రీ, విద్యార్థిని**

సబ్జెక్టులో తలెత్తే సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగినివృతిచేసు కుంటున్నాం. రోజుకో సబ్జెక్టు భోదిస్తున్నారు. అర్థం కాని విషయాలను, సబ్జెక్టులను ఉపా ధ్యాయులను అడిగి తెలుసుకుంటున్నాం. కష్టపడి చదివి పది జిపిఎ సాధిస్తా.

# జాతీయ స్థాయి తాంగ్ తా పోటీల్లో పతకం సాధించిన సింధు

*మర్రిగూడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన కట్కూరి సింధు ఈ నెల 2న మణిపూర్ ఇంపాల్‌లోని కోమల్ లంపక్ ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి తాంగ్ తా పోటీల్లో పతకం సాధించినట్లు వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో పతకం సాధించిన సింధును పలువురు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి, జిల్లా, మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. రాబోయే ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు ఎంపిక అవుతుందని తల్లిదండ్రులు, కోచ్‌లు ధీమా వ్యక్తం చేశారు.

# ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుండాలి

*తుంగతుర్తి, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*



ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని భవిత కేంద్రం నందు దివ్యాంగ విద్యార్థులకు క్రీడలు నిర్వహించి మాట్లాడారు. దివ్యాంగులు కష్టపడి అన్ని రంగాలలో రాణించగలరని తెలిపారు. మండల విద్యాధికారి బోయిని లింగయ్య మాట్లాడుతూ దివ్యాంగులు పాఠశాలకు వచ్చినట్లయితే చదువుతోపాటు విజ్ఞానం పెంపొంది ఆత్మవిశ్వాసంతో ముందుకు పోవచ్చు అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో దివ్యాంగులకు వివిధ రకాల అలవెన్సు స్కాలర్షిప్స్ మంజూరు పడుతున్నాయని తెలిపారు అనంతరం తేలిపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. రాములు గౌడ్, పరమేష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెలుగు రమేష్ తెరటిపల్లి మధుకర్ గుండగాని ఉపేందర్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత కలిగిన లబ్ధిదారులకు ఉచితంగా బియ్యం

*నల్లగొండ కలెక్టరేట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

డిసెంబర్ మాసమునకు గాను నల్లగొండ జిల్లాలోని ఆహార భద్రత కార్డుదారులకు 13220 మెట్రిక్ టన్నులు, అంత్యోదయ ఆహార భద్రత కార్డుదారులకు 1444 మెట్రిక్ టన్నులు మరియు అన్నపూర్ణ ఆహార బద్రత కార్డుదారులకు 0.950 మెట్రిక్ టన్నులు మొత్తం 14665 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించబడినట్లు జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కావున నల్లగొండ జిల్లాలో ఉన్న ఆహార భద్రతా కలిగిన ప్రతి లబ్ధిదారుణకు 10 కిలోల చొప్పున బియ్యంను ఉచితముగా పంపిణి చేయబడునని, జిల్లాలో వున్నా ప్రతి రేషన్ కార్డుదారులు ప్రభుత్వ చౌక ధరల దుకాణమునకు వెళ్లి ఉచిత బియ్యం పొందాలని సూచించారు.

# స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి

*నిడమనూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం మండలంలోని స్వర్ణకారులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా పలువురు స్వర్ణకారులు మాట్లాడుతూ కార్పోరేట్ వ్యవస్థతో స్వర్ణకారులకు పనులు లేక నానాటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి తోడు మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు దొంగ బంగారం పేరుతో పోలీసుల వేధింపులు కూడా అధికమయ్యాయన్నారు. ప్రభుత్వం స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, కార్పోరేట్ షాపులో వంకి, పుస్తె, మెట్టెలు అమ్మకుండా జీవో తేవాలన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణులందరికీ కూడా విశ్వబ్రాహ్మణ బంధు ఏరా ్పటు చేయాలన్నారు. గత ఐదు నెలల కాలంలో ఐదు స్వర్ణకారుల కుటుంబాలు పనులు లేక ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, ప్రభుత్వం స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కాసోజు కృష్ణమాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథుల రమేష్, అనుముల నర్సింహచారి, కాసోజు వెంకటాచారి, తుడుమిళ్ల వెంకటాచారి, జిల్లపెల్లి శంకర్, ఆడెపు సాయిరాం, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి ఆశయాలను సాధించాలి

*నడిగూడెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన కాసోజు శ్రీకాంతాచారి ఆశయాలను నేటి యువత సాధించాలని టిఆర్ఎస్ విద్యార్థి సంఘ నాయకులు, ఎంపిటిసి సిలివేరు విష్ణు పేరొ ్కన్నారు. శనివారం మండల కేంద్రమైన మర్రిగూడలో శ్రీకాంతాచారి 13వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొయ్య ఆరోగ్యం, మోడల్ స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ పందుల కృష్ణ, హరికృష్ణ, రమేష్, అనిల్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

*రాజపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం శనివారం భవిత సెంటర్లో వేడుకల సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాల్గొన్న వారు మాట్లాడుతూ దివ్యాంగులు కుంగి పోవాల్సిన అవసరం లేదని తెలుపుతూ తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని భవిత సెంటర్లో నిర్వహించారు .దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా రాజపేట హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణకుమారి .బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి లు హాజరై మాట్లాడారు . ఎంఈఓ జంగిటి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల కు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విషయాలన్నీ తెలుసుకున్నారు. సెంటర్లో జరిగే సహాయ పరికరాల గురించి ఐఆర్పి సత్యం వివరించారు. ఐఆర్పి సంధ్యారాణి భవిత సెంటర్లోని డైలీ శిక్షణ కార్యక్రమాల గురించి వారికి ఏ విధంగా శిక్షణ ఇవ్వడం వల్ల ఎన్ని ఏ విధంగా





డెవలప్ చేయడం గురించి ఆ విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు కొంతమంది ఉదాహరణల ద్వారా వాళ్ళకి తల్లిదండ్రులకు వివరించారు. బీర్ల ఐలయ్య ఫౌండేషన్ ద్వారా దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సహకారంతో రాజాపేట ఉప సర్పంచ్ బెజగం రాజేశ్వర్ గుప్త సహకారంతో రాజాపేట భవిత సెంటర్ నందు ఫిజియో థెరపీ సేవలను అందించే డాక్టర్ మత్స్య స్రవంతి , జడ్పీహెచ్ఎస్ కుర్రారం హెచ్ఎం పరమేశ్వరరావుల సహ కారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు సంధ్యారాణి తెలుపుతూ దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జింగిటి కృష్ణ రాజపేట సక్సెస్ స్కూల్ ప్రధా నోపాధ్యాయులు బూరుగు మహేందర్రెడ్డి హరిజనవాడ పిఎస్ హెచ్ఎం కరుణాకుమారి భవిత సెంటర్ ఉపాధ్యాయులు సంధ్యారాణి సత్యం ఎంఆర్సి స్టాఫ్ ఉప్పుల స్వప్న సిఆర్పిలు వెంకట రెడ్డి పద్మజ రాణి రాధిక పాల్గొన్నారు.

# తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం పోరాట ఫలితమే

*పెన్‌పహాడ్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం పోరాటాల ఫలితమే ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు జీవో జారీ చేసిందని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటమే ఫలితముగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ట్యాంక్ బండి పై పెడుతున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలని 367 సంవత్సరాల క్రితమే అరాచకం చేసేవాళ్లను అరికట్టానికి కులమతా బేధం లేకుండా 12 మందితో తయారై 12,000 వేల మంది సైన్యాన్ని తయారుచేసి ఆరాచకలను అంతం చేసి పోరాటం చేసిన వ్యక్తి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాలు పెట్టకపోవడం పాఠ్యపుస్తకాల్లో చేర్చకపోవడం చాలా బాధాకరమైన విషయమని అలాగనే గోల్కొండ కోటపై విగ్రహం ప్రతిష్ట చేయాలని ప్రతి జిల్లా మండల కేంద్రంలోనూ విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఆయన పేరు మీద జిల్లా ప్రకటన చేయాలని ప్రతి గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న పేరు మీద కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని 2016 సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కిలాష్ పురం నుండి బస్సు జైత్రయాత్ర ప్రారంభించారని అప్పటి శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్యదర్శులు మాటూరు బాలరాజ్ గౌడ్ ఎం వి రమణ రాష్ట్రం కమిటీ నాయకులు ఏలుగూరు గోవిందు బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొని ట్యాంక్ బండిపై విగ్రహం ప్రతిష్ట చేయాలని 18 రోజులు అన్ని జిల్లా కేంద్రాలలో బస్సు జైత్ర యాత్ర పర్యటన చేసినారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొడిసేటి సైదులు అబ్బ గాని కాశయ్య బోడ సైదులు మామిడి వెంకన్న శనగాని రాంబాబు గుండు ఉప్పలయ్య మేకపోతుల రాందాస్ పందిరి సైదులు బోడ పరశురాములు గోపగాని ఎంకన్న శనగాని సైదులు గునుగుంట్ల సైదులు సోషల్ మీడియా మండల కన్వీనర పుట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం

*అర్వపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో 13వ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై శనివారం ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీ పరిధిలో గత 30 నెలలపాటు 1689 రకాల పనులను 11 కోట్ల 29 లక్షల 200 రూపాయలు వ్యయంతో పనుల నిర్వహణ జరిగిందన్నారు. ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ పనుల సంబంధించి జాబ్ కార్డు గ్రామాలలోని ప్రజలందరికీ



కలిగి ఉండాలన్నారు. జాబ్ కార్డు లేని వారికి తప్పనిసరిగా జాబ్ కార్డులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఏపీడి పెంటయ్య, సామాజిక తనిఖీ అధికారిని ఆషారాణి ఎంపీడీవో విజయ ఏపీఓ లు శైలజ రవీందర్ ఈసీ నగేష్ ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోడ పోస్టర్ ఆవిష్కరణ

*మద్దిరాల, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*



కార్మికులకు భద్రత భరోసా అనే నినాదంతో ఈ నెల సూర్యాపేట జిల్లా కేంద్రంలో డిసెంబర్ 14న జరిగే రాష్ట్ర ప్రథమ మహాసభను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బహుజన కార్మికుల సంఘాల సమైక్య బిఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎండి రఫీ జీవన్ పిలుపునిచ్చారు బిఎఫ్‌టియు అనుబంధ కార్మిక సంఘాలతో ఈరోజు మద్దిరాల మండలం కుక్కడం గ్రామంలో గోడ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, మహేష్, రమేష్, నరేష్, నరసయ్య, చెన్నయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

*అర్వపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం అరవపల్లి లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, కనుకు పద్మ శ్రీనివాస్, రైతు కో - ఆర్డినేటర్ పంది ఎర్ర నర్సయ్య, దేవాలయ చైర్మెన్ చిల్లంచెర్ల విద్యాసాగర్, ఉప సర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, తెరాస సీనియర్ నాయకులు కాపా వెంకటేశ్వరరావు, బందెల అర్వపల్లి, భూమయ్య, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్‌ను సన్మానించిన శ్రీకాంత్

*ఆలేరు టౌన్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణంలో శనివారం జరిగిన ప్రజా దర్బార్‌లో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ ఇటీవల తెరాస సంక్షేమ పథకాలకు ఆకర్షితులై డిసిసిబి చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో గులాబి కండువా కప్పుకున్న సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కౌన్సిలర్ బేతి రాములు, రాయపూరం నర్సింహులు, పట్టణ సెక్రటరీ జెనరల్ కుండే సంపత్, జింకల రామకృష్ణ, పత్తి వెంకటేష్, మన్నే సంతోష్, బింగి గణేష్, ఆలేటి అనిల్, జాషువా తదితరులు పాల్గొన్నారు.

# బుకింగ్ కౌంటర్‌లో వార్షిక తిరు కళ్యాణోత్సవ టికెట్లు

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



ప్రతి ఏటా అత్యంత వైభవంగా అంగరంగ వైభవేతంగా జరుగు శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం నుండి ఆలయ పునర్నిర్మానం తర్వాత యాదాద్రి ఆలయం మాడవీధుల్లో మొట్టమొదటిసారిగా జరుపబడుతున్న సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షికళ్యాణంలో భక్తులు పాల్గొనడం కొరకు భక్తుల సౌకర్యార్థం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక తిరు కళ్యాణ టికెట్లను యాదాద్రి దేవస్థానం ప్రధాన బుకింగ్ నందు విక్రయానికి అందుబాటులో ఉంచారు వార్షిక తిరు కళ్యాణ టికెట్ ధర 3000 రూపాయలు గా ఆలయ అధికారులు ప్రకటించారు.

# దారి కోసం ధర్నా

*రాజపేట ,డిసెంబర్ 3, ప్రభాతవార్త*



రాజాపేట మండలం నమిల గ్రామ అవాస పిట్టల గూడెం కు దారి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాజాపేట తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు .పిట్టల గూడెంకు దారి లేక సరైన సమయానికి వైద్యం అందక గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నారన్నారు. రోడ్డు పైన ప్రసవించి పసి పిల్లలు చనిపోవడం జరుగుతుందన్నారు. వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే రోడ్డు వేయించగలరాని రాజపేట తహసీల్దార్ రవికుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఊట్కూరి అశోక్ గౌడ్, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి ,శీలం పాపిరెడ్డి, మెడబోయిన శివరములు, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు నమిల సర్పంచ్ మమత రమేష్, గవ్వల నమిల ఉపసర్పంచ్ కాడిగాల్ల స్వామి, రేణిగుంట ఉపసర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, నరేష్, బర్మా శ్రీశైలం, మయకోటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో మహా పడిపూజ

*ఆత్మకూర్ ఎస్, డిసెంబర్ 03,*

ప్రభాతవార్త: మండల కేంద్రంలో శనివారం అయ్యప్ప నామస్మరణతోపడి పూజ మారుమ్రోగింది. మండల కేంద్రంలోని ములకలపల్లి మధు స్వామి ఇంట్లోమహాపడిపూజ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం చేపట్టారు. అనంతరం అయ్యప్ప స్వామికి జలాదివాసం చేపట్టి పురవీధుల్లో రథోత్సవం కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు మహాపడిపూజు కార్యక్రమాన్ని గురుస్వామి ఆకుల రమణ నిర్వహించారు. కార్యక్రమంలో బోళ్ల శ్రీనివాస్ రెడ్డి బోళ్ల వెంకట్ రెడ్డి లింగారెడ్డి సత్యనారాయణ నర్సిరెడ్డి పగిళ్ల విజయ్ మాధవరెడ్డి రాములు అమరేందర్ రెడ్డి శివ మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**హుజూర్నగర్ డిసెంబర్ 03 (ప్రభాతవార్త)**

పట్టణంలోని ఎస్ఎస్పి క్యాంపులోని భవిత కేంద్రం నందు జిల్లా సమగ్ర శిక్షా అభియాన్- విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సైదా పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగుల చిన్నారులలో వైకల్యం అనేది వారి శరీరానికే గానీ వారి మనసుకు కాదని, వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నాయని, వీటిని తల్లి దండ్రులు స క్రమంగా వినియోగించుకోవాలన్నారు. సమగ్ర శిక్ష వారు ఉచిత ఉపకరణాలు, ఉచిత ఆపరేషన్స్, అలవెన్సెస్ వంటి ఇవ్వడంతోపాటు ఫిజియథెరపీ సేవలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ముదిగొండ రవికుమార్ చిన్నారుకు 30 దుప్పట్లను ఎంఈవో చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ (బి) హెచ్ఎం రాధాదుర్గ మేడం, పిఎస్ హెచ్ఎం యతిపతిరావు, ఐసిడిఎస్ హుజూర్నగర్ సూపర్వైజర్లు హేమాదేవి, నిర్మల, ఫిజియోథెరపిస్ట్ మీరా, ఐఆర్పిలు పెండెం శ్రీనివాస్, గోవింద్, సిఆర్పిలు సైదులు,రమేష్, బ్రహ్మం, ఎంఐఎస్ సమీనా, ఎల్డిపి అబ్దుల్ అలీం, జయరాజు, వాలంటీర్ నాగమణి, కుక్కల మధుబాబు, నందిపాటి సైదులు, ప్రభాస్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## గ్రామాల అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపాలి

**మేళ్ళచెరువు డిసెంబర్ 03 (ప్రభాతవార్త)**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, ఎంపిడిఓ మహ్మద్ ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు గ్రామాల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. తహసిల్దార్ కొల్లు దామోదర్రావు మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరినీ నూతన ఓటర్లుగా నమోదు చేయించాలని, పేర్లు, ఇంటిపేర్లు, అడ్రస్లు తప్పులున్నచో సవరణ చేయించుకోవాలని, నూతన ఓటర్ జాబితా గురించి వివరించారు. వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో మెరిట్పై ఎంబిబిఎస్ సీటు సాధించిన ఉల్లి నేహను అభినందించి సత్కరించారు. గ్రామాల సమస్యలపై, గ్రామాల అభివృద్ధి గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సభలో వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, అధికారులు వీరయ్య, రాజు, ఉషారాణి, కృష్ణయ్య, మంగమ్మ, రాజకుమార్, జయచంద్ర, మోహన్,భాస్కర్, పవన్కుమార్, రాంబాబు, అంజయ్య, రాజశేఖర్రెడ్డి, శైలజ, గురవారెడ్డి, ఉపేందర్, రామకృష్ణ, నాగుల్ మీరా, రషీద్తోపాటు అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీకాంత్చారి వర్ధంతి

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 03 (ప్రభాతవార్త)**

తెలంగాణ మలి ఉద్యమంలో అసువులు బాసిన శ్రీకాంత్చారి 13వ వర్ధంతిని నేరేడుచర్లలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలి వద్ద శ్రీకాంత్చారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, గ్రంథాలయం చైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ సర్పంచ్లు కొణతం సత్యనారాయణరెడ్డి, కాసారపు వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగండ్ల శ్రీధర్, ఇంజమూరి రాములు, బొడ్డుపల్లి సుందరయ్య, ఎండి.అవ్సర్, గోపగాని మారయ్యగౌడ్, ఇంజమూరి మల్లయ్య, సులువ యాదగిరి, పోకబత్తిని రాజేష్, ఇస్హాక్, గంట సైదులు, పోకబత్తిని శేఖర్, ఇంజమూరి వెంకటేశ్వర్లు, షేక్ బషీర్, నాగయ్య, ఎస్కె.సైదా, కొప్పు లక్ష్మినారాయణ, పుల్లారావు, జాను, ఉపేందర్, బెల్లంకొండ గోవిందు, ఇంజమూరి శంకర్, జనార్ధనాచారి, రాము, ఇంజమూరి సైదులు, శ్రీకాంత్, నందిపాటి మహేష్ పాల్గొన్నారు.



## వేద మంత్రాలతో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 03 (ప్రభాతవార్త)**

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులు స్థలాన్ని విరాళం ఇవ్వగా శనివారం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వేదపండితులు మోలుగు శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో వేదమంత్రాలతో శంకుస్థాపన పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, కౌన్సిలర్లు కొణతం చినవెంకటరెడ్డి, జితేందర్రెడ్డి, గురు స్వాములు చిన్నపల్లి శ్రీను, చిట్యాల శ్రీను, అయిల శ్రీను, నాయకులు నాగండ్ల శ్రీధర్, కొణతం సత్యనారాయణరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, బాల వెంకటేశ్వర్లు, కట్ట గణేష్రెడ్డి, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ఇంజమూరి రాములు, గజ్జెల కోటేశ్వరరావు, భువనగిరి అంజయ్య, సురేష్, మల్లికార్జున్, సైదులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్ డ్రైవర్లకు జీతాలు పెంచాలి

**హుజూర్నగర్ డిసెంబర్ 03 (ప్రభాతవార్త)**

రైస్మిల్లో పని చేస్తున్న డ్రైవర్లకు వేతన విషయమై గతంలో చేసుకున్న జీతాల ఒప్పందం ముగిసినందున నూతన ఒప్పందం ప్రకారం వేతనాలు పెంచాలని కోరుతూ టిఆర్ఎస్ కెవి, సిఐటియు అనుబంధ రైస్ మిల్ డ్రైవర్ల యూనియన్ల ఆధ్వర్యంలో శనివారం రైస్ మిల్లర్ల యాజమాన్యంకు నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కెవి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీనర్సింహారావు, గజ్జి ప్రభాకర్, గెల్లి అప్పారావు, మిల్ డ్రైవర్లు పాల్గొన్నారు.



## శ్రీకాంతాచారి వర్ధంతి

**హుజూర్నగర్రూరల్ డిసెంబర్ 03 (ప్రభాతవార్త)**

మండలంలోని బూరుగడ్డ గ్రామపంచాయితీ పరిధిలో సర్పంచ్ షేక్ సలీమా రంజాన్ ఆధ్వర్యంలో శ్రీకాంతాచారివర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు.3 ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం ఆదెమ్మ, పంచాయితీ కార్యదర్శి కొండా ఉపేందర్, షేక్ అలీ, గూడెపు నాగలింగం, గండు సైదులు, వేముల సైదులు, కందుకూరి నర్సింహ, యరగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## లైన్స్క్లబ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారికి చేయూత

**హుజూర్నగర్టౌన్ డిసెంబర్ 03 (ప్రభాతవార్త)**

హుజూర్నగర్ పొంచర్ల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన




వనపర్తి ఆదిలక్ష్మి వెంకటేశ్వర్లు కుటుంబానికి చిరు వ్యాపారం చేసుకునేందుకు తోపుడు బండిని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంధాలయ కమిటీ చైర్మన్ దళపతి ఆర్థిక సహకారంతో సుమారు రూ.10 వేల విలువ చేసే తోపుడు బండిని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్క్లబ్ అధ్యక్షులు దంతూరి సైదులుగౌడ్, ప్రధాన కార్యదర్శి పిన్నని కోటేశ్వరరావువర్మ ప్రభావతి, కున్రెడ్డి నాగిరెడ్డి, బోళ్ల గోవిందరెడ్డి, ఐదుమల్ల అనిల్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాధనతోనే విజయాలు సాధిస్తాం

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 03 (ప్రభాతవార్త)**

సాధనతోనే విజయాలు సాధిస్తామని నేరేడుచర్ల, పాలకీడు ఎస్ఐలు



నవీన్కుమార్, సైదులుగౌడ్లు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ ఉద్యోగాల కోసం అభ్యర్థులకు కెవిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టి షర్ట్లను పంపిణీ చేశారు. పోలీస్ ఉద్యోగాల శిక్షణ పొందే క్రమంలో ఎలాంటి గాయాలకు లోను కావద్దని ఫలితాలు ఏ విధంగా ఉన్నా ప్రయత్నం మాత్రం మరువవద్దని అభ్యర్థులకు సూచించారు. ఆత్మ విశ్వాసంతో, చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ శకుంతలరెడ్డి, రాపోలు నవీన్కుమార్, సరికొప్పుల నాగేశ్వరరావు, జిలకర రామస్వామి, జింకల భాస్కర్, కర్రి సతీష్రెడ్డి, తక్కెళ్ల నాగార్జున, షేక్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చయ తాంబూలాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సైదిరెడ్డి

**హుజూర్నగర్రూరల్ డిసెంబర్ 03 (ప్రభాతవార్త)**

మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో పిఏసిఎస్ చైర్మన్ కట్ట



గోపాలరావు పద్మల కూతురు నిశ్చయ తాంబూలాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హాజరై వధూవరులు శ్రావణి, సాయి అవినాష్లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు చావా వీరభద్రరావు, కట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవం

**తిరుమలగిరి డిసెంబర్ 03 (ప్రభాతవార్త)**

తిరుమలగిరి మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రత్యేక అవసరాల పిల్లలతో ప్రపంచ వికలాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈవో ఐ.శాంతయ్య మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రతి సోమవారం డాక్టర్ చేత ఫిజియోథెరపీ నిర్వహిస్తున్నామని చెప్పారు. అవసరం ఉన్న వారికి ప్రత్యేక శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయబడుతున్నాయన్నారు. ప్రత్యేకమైన ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

# బిజెపిలో చేరిన ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి నాయకులు



**కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర రావు**

సూర్యాపేట ప్రభాతవార్త,
పట్టణంలో 31, 32 వ వార్డుకు చెందిన పలువురు ఆర్యవైశ్య నాయకులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర రావు సమక్షంలో శనివారం నాడు బిజెపి లో చేరారు. ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి పట్టణ అధ్యక్షుడు దొనికుమారి సంతోష్ కుమార్‌తో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు బిజెపి లో చేరారు. ఈ కార్యక్రమంలో సంకినేని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో ప్రారంభించిన వలు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ పథకాలలో పెద్దఎత్తున అవినీతి జరుగుతుందని విమర్శించారు. సిద్ధిపేట మినీ ట్యాంక్ బండ్ ను చాలా అద్భుతంగా నిర్మాణం చేశారని, సూర్యాపేట నుండి పత్రికా విలేకరులను, ప్రజలను తీసుకెళ్లి చూపిస్తానని ఆయన అన్నారు. సూర్యాపేట మినీ ట్యాంక్ బండ్ నిర్మాణంలో అవినీతి జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు నిధులు ఇస్తుందని కాని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన స్వంత పథకాలు గా ప్రచారం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆవాస్ యోజన, పసల్ భీమా యోజన, ఆయుష్మాన్ భారత్ లు రాష్ట్రంలో అమలు చేయడం లేదని, సుకన్య సమృద్ధి పథకం పై, ప్రమాద భీమా పథకాలపై తెలంగాణలో ప్రచారం చేయడం లేదని అన్నారు. రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పులపాలు చేశారని, అవినీతి పెరిగిపోయిందని, భూ ఆక్రమణలు పెరిగాయను, సామాన్య ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు.ప్రభుత్వ అధికారులు అధికార పార్టికి వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దొని కుమారి సంతోష్ కుమార్, బుద్దా శ్రవణ్ కుమార్ గుప్త, చల్లావిజయ్ కుమార్, బుద్దా శ్రీనివాస్, పడిశాల వెంకటేష్, ఉల్లి సందీప్, వల్లాల అనిల్ కుమార్, మీలా సాయి కార్తిక్, కోలా నరేందర్, గొడిశాల మహేష్, అబిమల్ల వినోద్, ఉప్పు సాయి, సందీప్, చేర్యాల మహేష్ లు బిజెపి లో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ కర్నాటి కిషన్, పట్టణ అధ్యక్షుడు హబీబ్, కౌన్సిలర్ కట్కూరి కార్తిక్, మీర్ అక్బర్, పల్స మల్సూర్, వల్దాసు ఉపేందర్, గజ్జల వెంకటరెడ్డి, కొండేటి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దళిత కుటుంబానికి దళితబంధుల అమలు చేయాలి

నకిరేకల్ నియోజకవర్గం,03,డిసెంబర్, ప్రభాతవార్త:
శనివారం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గమైనందున రామన్నపేట , చిట్యాల,నార్కెట్‌పల్లి, కట్టంగూరు నకిరేకల్,కేతేపల్లి మండలాల్లో దాదాపు 15నుంచి 16 వేల ఎస్‌సి కుటుంబాలు ఉన్నాయని, ఎస్‌సి కార్పోరేషన్‌నుండి కానీ ఏ ఇతర సంస్థ ల నుండికాని రుణాలు అందక యువకులు పనిలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అని అన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని,3ఎకరాలు ఇస్తామని మోసంచేశారని ఆరోపించారు.సబ్‌ప్లాన్ నిధులు దళితులకు చేరకుండా దారి మళ్లించారని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని దళిత కుటుంబాలకు 10లక్షలు ఇప్పించాలని , ఇందుకు స్థానిక ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు.ఈ సమావేశంలో ఎండి. యూసుఫ్, వంటెపాక నాగయ్య, రాజశేఖర్ , సతీష్, లెనిన్, జానీ,చెరుకుపల్లి సైదులు ,పసుపతి,వందిరి సతీష్,నరేష్, ప్రమోద్,శివాజీ,రాంబాబు,వెంకన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం చేయడం అభినందనీయం

**- ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్**



తిరుమలగిరి సాగర్, డిసెంబరు 03, ప్రభాతవార్త:
శ్రీదత్తాత్రేయస్వామి ఆశీస్సులతో బాణావత్ హరియా హానిమి దంపతుల సహకారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీపీ అంగోతుభగవాన్‌నాయక్ అన్నారు. శనివారం తిరుమలగిరిసాగర్ మండలంలోని నాయకునితండాలో శ్రీదత్తాత్రేయస్వామి అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, గ్రామ సర్పంచ్ కొండ, నాయకులు రామారావు, బీలు, హాతీరాం, బోడక, బిచ్యాలు, ముని, స్వాములు బాలు, రమేష్, శంకర్, ముని, రంగసాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బిజెపినే

**- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి**



హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 03 ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో అధికారంలోకి వచ్చేది బిజెపి పార్టీ అని, టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను బూత్‌స్థాయిలో ప్రజలలోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర నాయకులు డా.గట్టు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వర్తక సంఘం భవనంలో శనివారం నిర్వహించిన బిజెపి నియోజకవర్గ శక్తి కేంద్రాల ఇంఛార్జ్‌లు, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జ్ చాడాశ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఎపుడు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి కార్యకర్త బిజెపి గెలుపుపై సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులువేముల శేఖర్‌రెడ్డి, కొణతం లచ్చిరెడ్డి, అబ్బాస్, శేషు, పత్తిపాటి విజయ్, బాల్సు న్‌నాయక్, అంబళ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సిఎం సహాయనిధి

అడవదేవులపల్లి,03,డిసెంబర్, ప్రభాతవార్త:
పేదల ఆర్యోగానికి ఆర్థిక భరోసాగా సిఎం సహాయనిధి అండగా నిలుస్తుందని మిర్యాలగూడశాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు.శనివారం మిర్యాల గూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో అడవిదేవులపల్లి మండల పరిధిలోని బంగారుకుంటతండా గ్రామ పంచాయితీ చింతచెట్టుతండా గ్రామానికి చెందిన మూడావత్ వీరాకు మంజూరు అయిన సిఎం సహాయనిధి చెక్కును ఎంపిపి బాలాజి నాయక్‌తో కలిసి లబ్దిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వివిధ కారణాలతో అనార్యోగంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారికి సిఎం సహాయనిధి అందించి తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమ ంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మొల్కచెరల ఎంపిటిసి కాంతికృష్ణ కాంత్,టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నేనావత్ శ్రీను, బాల నాయక్,రామ్‌చందర్,స్వామి,బాలు ,సేవ ,తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారులకు చేయూతనివ్వండి



తిరుమలగిరి డిసెంబర్ 03 ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతంలో ఉన్న స్వర్ణకారులకు ప్రభుత్వం చేయూతనివ్వాలని స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడుఎం.ఈశ్వరాచారి అన్నారు. శనివారం మండలకేంద్రం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులు ముఖ్య భూమిక పోషించారని చెప్పారు. అలాంటి కార్పోరేట్ జ్యూయలరీషాపుల వలన విశ్వబ్రాహ్మణులకు చేతి నిండా పని లేక కుటుంబాలను పోషించడం భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇటీవల 5 కుటుంబాలు ఆత్మహత్య చేసుకునా న్నయని చెప్పారు. విశ్వ బ్రాహ్మణులకు ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తంగెళ్లపల్లి మధు సత్యనారాయణచారి, ప్రధాన కార్యదర్శి పోలోజు విజయ్, కందుకూరి కాంతయ్య, శ్రీనివాస్, లక్ష్మణాచారి, ప్రవీణ్,హరినాథ్, గిరి, దిలీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న శ్రీలతారెడ్డి



నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 03 ప్రభాతవార్త
నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రామాపురంలోని బిసి గురుకుల పాఠశాలలో నిర్వహించిన కరాటే పోటీలలో విజేతలకు శనివారం నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాలలో భోజనశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారంగురించి అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలకు అనుగుణంగా విద్యా, క్రీడల పరంగా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

# ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి



చిట్యాల టౌన్,03,డిసెంబర్, ప్రభాతవార్త:
చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో శనివారం ఫుడ్‌ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన రుచి, పుచికరమైనవంటలను తయారుచేసి ప్రదర్శించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది నరేందర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైనాహారపు అలవాట్లను విద్యార్థులు బాల్యదశనుండే అలవర్చుకోవాలని,బలవర్ధకమైన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.జంక్ ఫుడ్‌కు పిల్లలు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు.అనంతరం ఉత్తమమైన వంటలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరుస్పా ండెంట్ గద్దం విశ్వనాథ్, డైరెక్టర్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పెద్ది పద్మ,నమ్మల ఆనంద్,యాకారి యాదయ్య,కందుల గణేష్, శమీ ముస్సీసా బేగం,అలీముద్దిన్, ఎస్.జ్యోతి, జబబేదా, స్వాతి,సుధారాణి, ధనలక్ష్మి, రమాదేవి,మౌనిక, ప్రసన్న, నస్రీన్,విద్యార్థులు,తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కెసిఆర్ ప్రభుత్వం పెద్దపీట

ప్రభాతవార్త సూర్యాపేట

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి

సూర్యాపేట, దివ్యంగులకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని దివ్యంగులకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా మహిళ, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జి వి వి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యాక్రమం లో రాజ్యసభ సబ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . దివ్యంగుల అవసరాలను గుర్తించి వారికి ఏమి కావాలి అని ఆలోచించి దివ్యంగుల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందన్నారు. గతంలో రూ.750 ఉన్న వికలాంగుల పింక్షన్ ను తెలంగాణ ఏర్పడ్డాక రూ.3016 ఇస్తున్న ఏకైక ప్రబుత్వం తెలంగాణ ప్రబుత్వం అని అన్నారు. సకలాంగులతో సమానంగా వికలాంగులు అన్నిట్లో ముందుండలని వారికి దివ్యాంగ ఉపకరణాలు, సబ్సిడీ రుణాలు, వివాహ



పారితోషకాలు, మెరిట్ స్కాలర్షిప్లు అందజేసి వారి సంక్షేమం కొరకు నిదులు తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో దివ్యంగుల ఆశీర్వాదం ఉండాలని కోరారు. జిల్లా కేంద్రంలో దివ్యంగుల కొరకు అన్ని వసతులతో కూడిన భవనానికి త్వరలో కేటాయిస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించి క్షేత్రస్థాయిలో దివ్యాంగుల సంక్షేమ పథకాలు చేరే విధంగా కృషి చేయడం జరిగిందని సకలాంగులకు దీటుగా దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని, శారీరకంగా వైకల్యాన్ని అధిగమించి అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. అనంతరం మైనార్టీ వెల్ఫేర్ నుండి సూర్యాపేటకు చెందిన రెండు కాళ్లు కోల్పోయిన నజీర్ పాషకు జ్యూస్ స్టాల్ పెట్టుకొనుటకు 4 లక్షల 50 వేల రూపాయలు

## త్వరలో జిల్లాలో దివ్యాంగ సంక్షేమ భవన నిర్మాణానికి మంత్రి హామీ

చెక్కును అలాగే గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామం చెందిన వికలాంగుడు పోలంపల్లి మహాంజనేయులు కు మినరల్ పాండ్ ద్వారా 3 లక్షల రూపాయల చెక్కును అందజేసిన రాష్ట్ర మంత్రివర్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి అందజేశారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో రాణించిన సూర్యాపేట దివ్యాంగ క్రీడాకారులను సన్మానించడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు ట్రై సైకిల్ మరియు వీల్ చైర్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక, ఎలిమినేటి సందీప్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమల్ల అన్నపూర్ణ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, సూర్యాపేట జడ్పీటిసి జీడి బిక్షం ఎంపీపీ రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ, జిల్లా వైద్యాధికారి కోటాచలం, మెప్మా పీడీ రమేష్ నాయక్, దివ్యాంగ సంఘాల ప్రతినిధులు నయుం, రాజేష్, జహీర్ బాబా, సతీష్, చిలక నాగేశ్వరావు, సైదులు, శ్రీనివాస్, రవీందర్, వార్డ్ కౌన్సిలర్ సుంకరి అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు కానిస్టేబుల్‌లకు హెడ్ కానిస్టేబుల్స్‌గా ఉద్యోగోన్నతి

### శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్



సూర్యాపేట, పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న కానిస్టేబుల్ గిరి, గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న కానిస్టేబుల్ మట్టయ్య ఇరువురికి హెడ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగోన్నతి లభించింది, ఈ సందర్భంగా వారు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ గారిని కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ గారు వారికి ప్రమోషన్ పత్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపినారు, ప్రమోషన్ తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని ప్రజలకు విలువైన సేవలు అందించి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని, సహ ఉద్యోగులతో కలిసిమెలిసి పలిచేయాలని ఆదర్శంగా నిలవాలని ఎస్పీ గారు కోరినారు.ఈ సమావేశం నందు జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు రామచంద్ర గౌడ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

## గొల్ల కురుమల కుటుంబాలను చైతన్యం చేయాలి



గుండాల, డిసెంబర్ 03 ప్రభాతవార్త :

సమాజంలో గొల్ల, కురుమలను చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా యూత్ అధ్యక్షులు బొడ్డు అంజనేయులు యాదవ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమలను ఆర్థిక, సామాజిక రంగాల్లో రాణించేందుకు అహర్నిషలు కృషి చేయాలని ఆయన కోరారు.

## వృద్ద దంపతులను కత్తితో బెదిరించి 4 వేయిల రూపాయలు చోరి

పెన్‌పహాడ్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:

వృద్ద దంపతులను కత్తితో బెదిరించి 4 వేయిల రూపాయలు చోరీ చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా పెనుపహాడ్ మండలం అన్నారం బ్రిడ్జి గ్రామం లో శుక్రవారం వారం పట్టపగలు జరిగింది. అన్నారం బ్రిడ్జి గ్రామములో ఊరు చివరిలో ఒక రేకుల గదిలో 60సంవత్సరాలుపై బడి వున్న వృద్ద దంపతులు దింతరబోయిన వెంకయ్య అచ్చమ్మ లు నివసిస్తున్నారు. ఈ వృద్ధదంపతులకు ఉన్న ఏకైక కుమారుడు నాగయ్య సూర్యాపేట లో మెకానికి షాప్ పెట్టుకొని జీవిస్తున్నాడు. ఒంటరిగా ఉంటున్న వృద్ధ దంపతులను చూసిన ఒక ఆగంతుకుడు మాస్కు ధరించి ఇంటిలోకి ప్రవేశించి వారికీ కత్తి చూపించి. మీదగ్గర ఉన్న డబ్బులన్నీ ఇవ్వండి లేకపోతే చంపుతానని బెదిరించడము తో బయపడిన ఆ వృద్ధ దంపతులు వారు ఇంట్లో దాచుకున్న 4వేల రూపాయలు ఆగంతకుడికి ఇవ్వడముతో అవి తీసుకొని ఉడా0చాడు. పోలీస్ స్టేషన్‌లో ఇంతవరకు పిర్యాదు చేయలేదని వృద్ద దంపతులు తెలిపారు.

# తెలంగాణ ప్రతిష్టను దేశస్థాయిలో దిగజారుస్తున్న సీఎం కేసీఆర్

ప్రభాతవార్త సూర్యాపేట

పంజాబ్లో రైతు కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన చెక్కులు బౌన్స్ కావడం సిగ్గుచేటని, తెలంగాణ ప్రతిష్టను దేశంలో దిగజారుస్తున్నాడని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 21వ వార్డు శ్రీలత, జీవనజ్యోతి ఆధ్వర్యంలో వార్డు వార్డుకు కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ మద్యం కుంబ కోణంలో 100 కోట్ల స్కామ్ చేసినట్టు సిబిఐ నోటీసులు ఇచ్చిందన్నారు. సీఎం కేసీఆర్ ఆయన కుటుంబం దేశవ్యాప్తంగా తెలంగాణ పరువు ను తీసుకున్నారని మండిపడ్డారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇటు కుటుంబాన్ని అటు రాష్ట్రాన్ని నవ్వుల పాలు చేస్తున్నాడని ఆరోపి ంచారు. రాజకీయం కోసం కాదని ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వాటిని పరిష్కరి ంచడానికి వార్డువార్డుకు కాంగ్రెస్ పార్టీ పాద యాత్ర చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.



జిల్లా కేంద్రంలో పశువుల దిడ్ల కన్నా హీనంగా, అధ్వానంగా వార్డులు మారాయని ఆవేదన వ్యక్తం చేశారు .జిల్లా కేంద్రంలో నడిబొడ్డులో ఉన్న పుల్లారెడ్డి చెరువు డంపింగ్ యార్డ్ గా మారిందని చెత్తాచెదారాలు పేరుకుపోయి ప్రజలు నివసించే పరిస్థితి లేదన్నారు. ఎన్నో ఆకాంక్షలతో తెలం గాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే ప్రజల ఆశలు ఆవిరి చేస్తూ సీఎం కేసీఆర్ కుటుంబం మాత్రమే భోగాల అనుభవిస్తుందని ఆరోపించారు .మంత్రి జగదీశ్వర్ రెడ్డి కి దమ్ముంటే జిల్లా కేంద్రంలో ఉన్న ఏ వార్డుకైన నాతో పాటు పాదయాత్ర చేయాలని ప్రజల సమస్యలను వినాలని సవాల్ విసిరారు .కావాలనే ప్రతిపక్ష కౌన్సిలర్ల వార్డులో నిధులు కేటాయించకుండా అభివృద్ధిని దూరం చేస్తున్నాడని విమర్శించారు .ఏ ఒక్కరికి అధికారం శాశ్వతం కాదని త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దేశంలో రాష్ట్రంలో ప్రపంచమే చూసేలా అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వార్డుల్లో మురుగునీరు ప్రవహించడం లేదని, చెత్త పేరుకుపోయిందని వారానికి ఒకసారి కూడా మంచినీరు వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రైతు రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు .పేద ప్రజలు టిఆర్ఎస్ పాలనలో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్ నిత్యావసర సరుకులు ధరలను అదుపు చేయడంలో టిఆర్ఎస్,బిజెపి ప్రబుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆరోపించారు .

## పోలీంగ్ కేంద్రాల పరిశీలిన

ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 03 ప్రభాతవార్త :

మండలంలోని సర్వేపల్లి, ఆత్మకూర్, లింగరాజిపల్లి, పల్లెర్లలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను శనివారం తహశీల్దార్ ఎం.జయమ్మ పరిశీలించారు. ఆమె వెంట రెవెన్యు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ఆస్టార్ ఇండస్ట్రీస్ వద్ద కొనసాగుతున్న రిలే దీక్షలు

బీబీనగర్, డిసెంబర్ 03 ప్రభాతవార్త :

మండలంలోని కొండమడుగు పరిధిలోని ఆస్టార్ రసాయన పరిశ్రమ వద్ద గ్రామ కాలుష్య నిర్మూలన సమితి ఆద్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 30వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్యకారక కంపెనీలను శాశ్వతంగా తొలగించే వరకు తమ నిరాహార దీక్ష విరమించేది లేదని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రసాయన పరిశ్రమలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎంటబోయిన ఎట్టయ్య, వార్డు సభ్యులు సురేష్, దొడ్డి జంగయ్య, పంజాల రమేష్ గౌడ్, ఆరుముల్ల జహంగీర్, ఊటికొండ రాజు, బొబ్బిలి అంజనేయులు, పద్మ బిక్షపతి, చంద్రగాని కొండల్‌గౌడ్, గొరిగె మహేష్, కడెం కిరణ్‌కుమార్, చెరుకు బాస్కర్, జగిని అంజనేయులు గుప్త తదితరులు పాల్గొన్నారు.

## రజకుల సామాజిక భద్రతకు రక్షణ చట్టం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 03 ప్రభాతవార్త



రజకులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తీవ్ర వెనుకబాటుతనం ఎదుర్కొంటున్నారని తక్షణమే రజకులుసామాజిక భద్రతకు రక్షణ చట్టం చేయాలని రజక వృత్తిదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య అన్నారు. శనివారం రజక వృత్తిదారుల సంఘం జిల్లా ముఖ్య కార్య కర్తల సమావేశం స్తానికంగా జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ..స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా నేటికీ కొన్ని ప్రాంతాలలో రజక వృత్తిదారులపై దాడులు జరుగుతున్నాయని, కుల వివక్షతకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో పని చేస్తున్న దోభీలకు 9 నెలలుగా జీతాలు రావడం లేదని ఈ విషయమై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సంబంధిత కాంట్రాక్టర్లచే వేతనాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగారపు పాండు, దుగ్గి బ్రహ్మం, గూడెపు లక్ష్మీనర్సయ్య, ఇందిరాల శ్రీనివాస్, వీరస్వామి,లక్ష్మయ్య, ముత్తయ్య,వెంకన్న తదితరులు పాల్గొనా న్నరు.

# బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

**కోదాడ రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవడం ద్వారా రానున్న ఎన్నికల్లో సునాయాసంగా గెలుపొందవచ్చని బిజెపి జిల్లా శక్తి కేంద్ర ఇంచార్జి చాడ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలో బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జిల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. శక్తి కేంద్ర ఇంచార్జిల నియామకం గురించి చర్చించారు. ఈ కార్య



క్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచన, ఓర్సు వేళంగిరాజు, బొలిశెట్టి కృష్ణయ్య, వంగవీటి శ్రీనివాసరావు, యాదా రమేష్, కొణతం లచ్చిరెడ్డి, బూర మల్సూరుగౌడ్, మమతా రెడ్డి, అయితగోని జానయ్య, సాతులూరి హనుమంతరావు, ఒరుగంటి పురుషోత్తం, వంగాల పిచ్చయ్య, చలిగంటి ప్రమీల, ఆయా మండలాల శక్తి కేంద్ర ఇంచార్జులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత



**పాలకవీడు, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

అక్రమంగా తరలిస్తున్న సుమారు 12 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని శనివారం పట్టుకున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలంలోని బాదలాపురం గ్రామానికి చెందిన బంటు వెంకటేశ్వర్లు ఆటోలో తరలిస్తున్న 10 క్వింటాళ్ల బియ్యాన్ని నేరేడుచర్ల, కల్మల్‌చెరువుల నుండి తరలిస్తుండగా మండల పరిధిలో సమాచారం మేరకు పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంకు చెందిన చల్లా మల్లిఖార్జునరావు అక్రమంగా తరలిస్తున్న మరో రెండు క్వింటాళ్ల బియ్యాన్ని కూడా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు బియ్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఆయన

## విద్యార్థులకు ఆటల పోటీలు



**అనంతగిరి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని స్పెషల్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంఆర్‌టి మమత ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని ఆమె సేవలను గ్రామస్తులతో పాటుగా కొనియాడారు. వైకల్యం గల పిల్లలకు ఆట పాటల ద్వారా విద్యనందించి వారికి కావాల్సిన ఉపకరణాలను సమకూర్చడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భారతి రూ. 3 వేలు విరాళంగా అందజేశారు. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి ఆమె చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు గఫార్, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వికలాంగ బ్యాంకు ఉద్యోగులకు సన్మానం



**కోదాడ టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిపి కాంప్లెక్స్ బ్రాంచిలో జిల్లాలోని అన్ని బ్రాంచిలలో గల వికలాంగ ఉద్యోగుల సేవలను గుర్తించి రీజనల్ మేనేజర్ టి. కృష్ణమోహన్ ఇతర అధికారులతో కలిసి శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగ ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవిప్రసాద్, త్రివేది, సతీష్‌రెడ్డి, కారేలాల్, పటేల్ శంకర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల అరెస్టు అప్రజాస్వామికం

**నడిగూడెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని కెజిబివి ఉపాధ్యాయులు శనివారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. భిక్షం, జిల్లా కార్యదర్శి ఎండి మౌలానా, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామినేని సతీష్, పి. కృష్ణయ్య అన్నారు. ఉపాధ్యాయుల సర్వీస్ క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న టిపిటిఎఫ్ నాయకులు, కెజిబివి ఉపాధ్యాయులను అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. సమస్యలు పరిష్కరించకపోగా అరెస్టులతో ఉద్యమాలను అణచివేయాలనుకోవడాన్ని ఖండించారు. ఈ నెల 15, 16న అన్ని కెజిబివిల ముందు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## తెలంగాణ అమరుల ఆశయాలను సాధించాలి



**నడిగూడెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని జెఎసి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన నడిగూడెంలో ఘనంగా నిర్వహించారు. జెఎసి నాయకులు సుధీర్, నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే భవిష్యత్ బాగుంటుందని ఆశించిన నిరుద్యోగులకు, ప్రజలకు నిరాశే ఎదురైందన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపిందన్నారు. ఈ కార్యక్రమంలో గోపినాథ్, గణేష్, గోపి, సందీప్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరానికి లక్ష రూపాయల విరాళం

**నడిగూడెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గ్రామానికి చెందిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగి వెంపటి రామాంజనేయులు రమాదేవి దంపతులు, కుటుంబ సభ్యులు రూ. 1.01,116 శనివారం విరాళంగా అందజేశారు. భోజనశాల నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి సహకరించాలని సాయిసేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య తెలిపారు. దాతలను అభినందించారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్, దివ్వెల శ్రీనివాసరావు, భోనగిరి ఉపేందర్, ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు పట్ల హర్షం

**మునగాల, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు చేయడం పట్ల టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి కోల ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్పోరేట్ స్థాయిలో ప్రతి పేదవాడికి వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతమైన ఆరోగ్య ఉప కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## శివాజి విగ్రహ ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలి



**భువనగిరి, డిసెంబర్ 03 ప్రభాతవార్త :**

పట్టణంలోని పెద్దచెరువు కట్ట ప్రారంభ స్థలంలో శివాజి విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ ఎజెండాలో చేర్చి అఖిలపక్ష సమ్మతితో అనుమతి మంజూరు చేయాల్సిందిగా కమీషనర్‌కు వీర శివాజి యూత్ అద్యక్షులు సుదగాని రాజు ఆద్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరీ 19న శివాజి జయంతిలోపు పట్టణంలో శివాజి విగ్రహం ప్రతిష్టించాలంటే స్థల అనుమతి మంజూరు చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పోత్నక్ సన్ని, దేశెట్టి సాయి చరణ్, పట్నం ప్రనయ్, నర్ల స్నెహిత్, పెండెం లక్ష్మణ్, ఎదుగని సాయి, కిరణ్, రాఘవ, నితీష్, సాయిరాజ్, వరుణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన మండల వాసి



**మునగాల, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో సీనియర్స్ విభాగంలో పరుగు పందెంలో మండలంలోన నర్సింహులగూడెం గ్రామానికి చెందిన సోమపంగు శ్రీకాంత్ మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను జిల్లా సంక్షేమ శాఖ అధికారి జ్యోతి పద్మ అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. భవిష్యత్తులో మరెన్నో రాష్ట్ర స్థాయి బహుమతులు గెలుపొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దివ్యాంగులు, అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం



**మునగాల, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

మునగాల మండలంతో పాటు కోదాడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అహర్నిశలు కృషి చేసున్నారని కలకోవ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కలకోవలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్యం సకాలంలో అందక, కార్పోరేట్ వైద్యం పొందలేక గ్రామీణ పేదలు చాలా మంది ప్రాణాలు కోల్పోయి ఆర్థికంగా చితికిపోయి జీవనం కొనసాగిస్తున్న వారందరినీ చూసి చలించి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి పేదవాడికి కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించాలని ఆకాంక్షించి నూతన ఆరోగ్య ఉప కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ కలకోవ గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని మంజూరు చేయించి నూతన ఆసుపత్రి భవన నిర్మాణం కోసం మంజూరు చేయించినందుకు గాను గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఎంపిటిసి గన్నా భవాని నర్సింహారావు, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొంపల్లి వీరబాబు, పాలకవర్గ సభ్యులు మునగలేటి వీరబాబు, చిర్రా నిర్మల వీరబాబు, కోఆప్షన్ సభ్యులు పనస వీరయ్య, మండవ సైదులు, అనంతు శ్రీను, నాయకులు తిప్పని వీరయ్య, తొండల లింగయ్య, మునగలేటి నాగయ్య పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి



**మునగాల, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

నాణ్యమైన ఆహార పదార్థాల అమ్మకాలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఓ రెస్టారెంట్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాటాల్డుతూ నిర్వాహకులు నాణ్యతను పాటిస్తూ వినియోగదారులకు మంచి సేవలు అందించాలన్నారు. పెట్టుబడిదారులు నూతన వ్యాపారాలను నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. నగరాలకు ధీటుగా వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలన్నారు. నూతన వినూత్న పద్దతుల్లో వ్యాపార సంస్థలు ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను వ్యాపార సంస్థ యజమానులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు క్రాంతి, నెమ్మాది వెంకటేశ్వర్లు, సాయిరెడ్డి, డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సుంకర అజయ్‌కుమార్, నెమ్మాది భిక్షం, నల్లపాటి శ్రీనివాసరావు, తొగరు రమేష్. సర్పంచ్ చింతకాయల ఉపేందర్, కోలా ఉపేందర్, నరేందర్‌రెడ్డి, బుచ్చిపాపయ్య, బండారు సత్యనారాయణ, గన్నా నరిసింహారావు, ఎల్‌పి రామయ్య, రామకృష్ణ, ఉడుం కృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ



**మోటకొండూర్, డిసెంబర్ 03 ప్రభాతవార్త :**

ఈ నెల 11న ఆలేరులో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ, బహిరంగ సభను విజయవంతం చేయాలని కురుమ సంఘం మండల అధ్యక్షులు రేగు చంద్రశేఖర్ సంఘ నాయకులకు పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రేగు సిద్దయ్య, గవ్వల నర్సింహులు, అచ్చయ్య, సోములు, శ్రీశైలం, లింగం, ఉపసర్పంచ్ శ్రీనివాస్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక



**ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 03 ప్రభాతవార్త :**

మండల ఐఖ్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల పట్ల శాపంగా మారిన కాంట్రిబ్యుటరీ పెన్షన్ విదానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విదానాన్ని పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన అధ్యక్షులుగా దర్శనం వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా జూకంటి కరుణాకర్, ఉపాధ్యక్షులుగా ఎలిమినేటి సోమయ్య, సురకంటి అనిత, కోశాధికారిగా దొడ్డి రవి, కార్యదర్శులుగా జోరుక మల్లేశ్, దొడ్డి సునిత, బారతమ్మ, ఎల్లయ్య, రవి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సాంస్కృతిక కమిటి కన్వీనర్ రమేష్, ఆడిట్ కమిటి సభ్యులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు దడిపల్లి వెంకన్న తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీకాంతచారి వర్ధంతి



**మోత్కూర్, డిసెంబర్ 03 ప్రభాతవార్త :**

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మరియు పొడిచెడు గ్రామంలో మలిదశ తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంతచారి 13వ వర్ధంతి సందర్భంగా బిజెపి ఆద్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొట్టు అబ్బయ్య, గౌరు శ్రీనివాస్, బయ్యని రాజు, నోముల వెంకన్న, ముత్తినేని తిరుమలేష్, యువమోర్చ జిల్లా కార్యదర్శి చొల్లేటి నరేష్, దోర్నాల హరీష్, శ్రీధర్, టంగుటూరి వెంకన్న, మామిడాల యాకేష్, కందుకూరి ప్రకాశం, పాదం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి



**అనంతగిరి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

టిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులకు రూ. 1554 కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. నిధుల కేటాయింపు విషయంలో కోదాడ నియోజకవర్గానికి ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా బొల్లం మల్లయ్యయాదవ్ కృషి చేశారని, అందులో భాగంగానే అనంతగిరి మండలంలోని వాయిలసింగారానికి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, వాయిలసింగారం నుండి కోదాడ వరకు బిటి రోడ్డు మంజూరు అయ్యాయన్నారు. నియోజకవర్గంతో అనంతగిరి మండల అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యేకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విచారణ నివేధికను పోస్టల్ సూపరిండెంట్‌కు అందజేస్తా



**గుండాల, డిసెంబర్ 03 ప్రభాతవార్త :**

చనిపోయిన పెన్షన్ లబ్దిదారుల నిధులను స్వాహా చేసిన సంఘటనపై పోస్టల్ డిపార్మెంట్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి విచారణ జరిపారు. శనివారం ఆయన మండలంలోని అనంతారం గ్రామంలో చనిపోయిన పెన్షన్ లబ్దిదారుల పేరుమీద సుమారుగా రెండు సంవత్సరాల పెన్షన్ డబ్బులతో పాటు మరికొంతమంది లబ్దిదారులు చనిపోయినా కూడా దర్జాగా పెన్షన్ పంపిణి నిర్వహకులు కాజేస్తున్నారని జిల్లా పోస్టల్ సూపరిండెంట్‌కు అందిన ఫిర్యాదే మేరకు అశోక్‌రెడ్డి విచారణ జరిపారు. గ్రామంలో చనిపోయిన వ్యక్తుల వివరాలను సేకరించి వారి పేరుమీద ఏ నెల వరకు ఎంత నిధులు డ్రా చేశారన్న వివరాలతో బాధితులతో సమగ్ర విచారణ జరిపారు. పెన్షన్‌ల పంపిణిలో బాద్యులు ఏస్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని విచారణ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**మునగాల, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ వద్ద జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే మునగాల నుండి బరాఖత్‌గూడెం వైపుకు ద్విచక్రవాహనంపై రాంగ్ రూట్‌లో వెళ్తుండగా విజయవాడ నుండి హైద్రాబాద్ వైపుకు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం కోదాడ వైద్యశాలకు తరలించినట్లు సమాచారం. ప్రమాదం గురించి తమకు ఎలాంటి సమాచారం లేదని పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియరావాల్సి ఉంది.

## అర్హత కలిగిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**వలిగొండ, డిసెంబర్ 03 ప్రభాతవార్త :**

అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని భువనగిరి ఆర్డిఓ భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని టేకులసోమారం, వలిగొండ, నాగారం గ్రామాల్లో ఓటు హక్కు నమోదు కేంద్రాలను పరిశీలించి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు ఒక వజ్రాయుధం వంటిదని 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా నియమ నిబంధనలు పాటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలోని లోతుకుంట ఆదర్శ పాఠశాలలో కళాబృందం వారిచే ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గణేష్ నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ గ్రామం అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతాం

### ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

**భువనగిరి, డిసెంబర్ 03 ప్రభాతవార్త :**
భువనగిరి నియోజకవర్గంలోని ప్రతీ అభివృద్దే ద్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మొటమొదటిసారిగా గ్రామ పంచాయతీకి వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసి గ్రామంలో పూర్తిస్థాయిలో శనివారం ప్రారంభించారు. అంతకు ముందు గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర ్పంచ్ సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్‌లు మంత్రి కోసం పలు మార్లు తిరిగారని డేట్లు కూడా వచ్చినా కుదరలేదన్నారు. గ్రామీణ అభివృద్ది శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రావాలని పట్టువదల కుండా మాట్లాడారని, అనుకోని ముఖ్యమైన పని ఉండడం వల్ల రాలేకపోయాడన్నారు. తాజ్పూర్ గ్రామంలోని దళితబంధు పథకంలో 27 మందికి రూ.2 కోట్ల 70 లక్షలు అందజేసినట్లు, నియోజకవర్గానికి 100 యునిట్లు వచ్చాయని అందులో భాగంగా ప్రతీ మండలానికి 25 యునిట్లు కేటాయించగా తాజ్‌పూర్ గ్రామానికి రెండు యునిట్లు అదనంగా కేటాయించినట్లు తెలిపారు. గతంలో కనీసం తాగడానికి నీళ్లులేని పరిస్థితి ఉండేదని, సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, మంచినీటి సౌకర్యం, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజి, పల్లె ప్రకృతివనం, స్మశానవాటిక నిర్మాణం, హరితహారం, మొక్కల పెంపకం వంటి మహత్తర కార్యాలన్ని చేపట్టారన్నారు. ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాజ్‌పూర్ గ్రామానికి మంచి పేరు ఉందని అభివృద్దిలో ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, సర్పంచ్ సురేష్, ఉపసర్పంచ్ ర్యాకల సంతీష శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మణ్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, జెడ్పీసీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సునంద, ఎంపిడిఓ గుత్తా నరేందర్‌రెడ్డి, బీబీనగర్ ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్, ఎంపిఓ అనురాధ, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్ల య ్య, ఎంపిటిసిల ఫోరం మండల అధ్య క్షులు సామల వెంకటేశం, టిఆర్ఎస్ జిల్లా నాయకులు బల్గూరి మదుసూదన్‌రెడ్డి, పాండు, మల్లికార్జున్, పాండు, బోయిని పాండు, కేశవపట్నం రమేష్, ఓంప్రకాష్ గౌడ్, వెంకట్‌గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**అడ్డగూడూర్, డిసెంబర్ 03 ప్రభాతవార్త :**
మండలంలో ఇటీవల హాజీంపేట గ్రామ సర్పంచ్ బొమ్మగాని ప్రవలిక మామ బొమ్మగాని వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామరి ్శంచి సానుబూతిని వ్యక్తం చేశారు. ఎంపిటిసి బట్ట చిన్నవెంకటయ్య సోదరుడు బట్ట రాంమల్లు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజి ఎస్ఎంసి చైర్మన్ సైదులు ఇటీవల గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెరాస గ్రామ ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన సతీష్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే గాధరి కిషోర్ మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తకు అందుబాటులో ఉంటానని కార్యకర్తలను కాపాడుకోవడంతో తెరాస పార్టీ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఆయిల్‌ఫెల్ చైర్మన్ కంచర్ల రామకృష్ణరెడ్డి, ఎంపిపి దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి, పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, తెరాస మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ మేగారెడ్డి, తెరాస మండల ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, మాజి మార్కెట్ చైర్మన్ మహేందర్ నాథ్, తెరాస యువజన అధ్యక్షులు లింగల అశోక్ గౌడ్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన హరిశంకర్ గౌడ్



**మోటకొండూర్, డిసెంబర్ 03 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని ఇటీవల గాజుల బాలయ్య గౌడ్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని శనివారం బిజెపి రాష్ట్ర నాయకులు సూదగాని ఫౌండేషన్ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్ పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిదంగా చందెపల్లి గ్రామానికి చెందిన మార్క చిన్న అయిలయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబానికి ప్రగాడ సానుబూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం ఉపసర్పంచ్ గాజుల దామోదర్ గౌడ్, గాజుల బాలరాజు, తండ కృష్ణ, సిలివేరు రాములు, గాజుల మల్లేశ్, ఎల్లయ్య, కొమురయ్య, శ్రీనివాస్, భరత్, కుటుంబ సభ్యులు గాజుల వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీకాంతచారి వర్దంతి



**అడ్డగూడూర్, డిసెంబర్ 03 ప్రభాతవార్త :**
మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చిన తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి 13వ వర్దంతి మండల కేంద్రంలో స్వర్ణకారుల సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కమిటి పిలుపుమేరకు ఆత్మహత్యలు, స్వర్ణకారుల సమస్యలపై తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఏర్పడ్డాక విశ్వబ్రాహ్మణులకు మంచిరోజులు వస్తాయని అనుకుంటే అన్యాయమే జరుగుతుందని ఆరోపించారు. విశ్వబ్రాహ్మణులకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి వడ్డీలేని రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షులు రాజపేట వెంకటరమణచారి, ప్రధాన కార్యదర్శి చిట్లోజు లక్ష్మణాచారి, జిల్లా కార్యదర్శి శివకోటి సత్యనారాయణచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లి వెంకటాచారి, ఉపాధ్యక్షులు బ్రహ్మానంద సాగర్, మారోజు శ్రీనివాసచారి, వేణు, రాజు, తదిరతులు పాల్గొన్నారు.

## అద్భుత విజయాలకు అంగవైకల్యం అడ్డురాదు



**గుండాల, డిసెంబర్ 03 ప్రభాతవార్త :**
అంగవైకల్యాన్ని అందిగమించి వికలాంగులు అద్భుత విజయాలు సాధిస్తున్నారని ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్ అన్నారు. శనివారం ఆమె ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు ఆత్మాన్యూనతా భావాన్ని పక్కన పెట్టిన ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే సాధించలేనిది లేమిలేదన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, ఎండిఓ జి.శ్రీనివాస్, ఎంపిటిసి కుంచాల సుశీల అంజిరెడ్డి, కాంప్లెక్స్ ప్రదానోపద్యాయులు గిరివర్ధన్, రిటైర్డ్ ఎంఈఓ గార్లపాటి సోమిరెడ్డి, అంగన్‌వాడి సూపర్‌వైజర్ కెమిమి, ఐఆర్‌పి షాబాన, పిఆర్‌పి దేరనబోయిన లింగయ్య, దివ్యాంగుల మండల అధ్యక్షులు గన్న నర్సిరెడ్డి, ఉపాద్యాయులు మాధవరెడ్డి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## క్రీఢా శిభిరానికి ఆర్ధిక సహాయం



**ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 03 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో పోలీస్ ఉద్యోగాల కోసం నిర్వహిస్తున్న క్రీడా శిక్షణా శిభిరానికి కాంగ్రెస్ నాయకులు గొర్ర విష్ణు రూ.5000 ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. యువకులు మంచి శిక్షణతో ఉద్యోగాలు పొంది ఆర్ధికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళి, సరస్వతీ విద్యాలయం హెచ్ఎం పంజాల నర్సయ్య, యూత్ సభ్యులు చెరుకు శ్రీనివాస్, పోతగాని మల్లేశ్, దొంతరబోయిన బాస్కర్, మత్స్యగిరి, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## 14 నుండి హమాలీల సమ్మె

**భువనగిరి, డిసెంబర్ 03 ప్రభాతవార్త :**
ఈ నెల 14 నుండి సివిల్ సప్లై కార్పోరేషన్‌లో పనిచేస్తున్న హమాలీలు ఎగుమతి, దిగుమతి పనులను నిలుపుదల చేసి నిరవదిక సమ్మె చేస్తున్నట్లు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ తెలిపారు. శనివారం పౌర సరఫరాల శాఖ కార్యక్రమంలో గ్రేడ్-1 అకౌంటెంట్ అంజనేయులుకి ఏఐటియుసి ఆద్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభత్వం సివిల్‌సప్లై కార్పోరేషన్‌లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు గత 11 నెలల నుండి గత ఒప్పందం ప్రకారం హమాలీ రేట్లు పెంచి అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, గత ఒప్పందం ప్రకారం జీఓను విడుదల చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిఓలో ప్రత్యక్షంగా 11 నెలల బకాయిలు, రేట్లతో పాటు ఒప్పందంలో పేర్కొన్న దసరా పండుగకు స్వీట్ల డబ్బాలు, యునిఫామ్ కుట్టుకూలి, మహిళా కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్, సివిల్ సప్లై హమాలి యునియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, పురుగుల మారయ్య, పాపగల్ల శంకరయ్య, చొప్పరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# తల్లిని వేధిస్తున్నాడని...తండ్రిని రోకలిబండతో కొట్టి చంపిన కొడుకు

## -మృతున్ని అన్న ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన సీఐ.విఠల్‌రెడ్డి,ఎస్ఐ వీరబాబు





**పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్03 ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలోని అజ్మాపురం గ్రామంలో తరచూ మద్యం తాగి ఇంటికి వచ్చి ప్రతిరోజు తల్లిని వేదిసున్నాడని రోకలిబండతో తండ్రిని తలపై కొట్టడంతో తండ్రి చనిపోయిన సంఘటన మండలంలో బుదవారం నాడు చోటుచేసుకుంది.మృతున్ని అన్న కోమండ్ల విష్ణు ఫిర్యాదు మేరకు కొండమల్లేపల్లి ఇంచార్చ్ సీఐ విఠల్‌రెడ్డి, గుడిపల్లి ఎస్ఐ వీరబాబు విచారణ చేపట్టిన్నారు,గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అజ్మాపురం గ్రామాని న్కి చెందిన కోమండ్ల విష్ణు రెండోవ తమ్ముడు అగు కోమండ్ల బ్రహ్మాం 45 సం,అతనికి భార్య కొడుకు,కూతురు కలదు,సంవత్సరం క్రింతం కూతురి వివాహం ఆదే గ్రామంలోని బోడ్డుపల్లి ఆంజనేయులకు ఇచ్చి పెళ్లి చేసినాడు,బ్రహ్మాం కొడుకు కోమండ్ల రమేష్ కొండమల్లేపల్లిలోని ఒకేషనల్ కాలేజీలో రెండవ సంవత్సరం చదువుతున్నాడు,కోమండ్ల బ్రహ్మాం ప్రతిరోజు మాదిరిగానే మంగళవారం నాడు తనకు ఉన్న రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో భార్యతో కలిసి పనులు చేసుకొన్ని ఇ ంటికి వచ్చారు.రాత్రి సమయంతో తండ్రి మద్యం త్రాగి వచ్చి తల్లిని వేధిస్తుండంతో ఇంట్లో ఉన్న రోకలిబండతో తండ్రిని తలపైన కొట్టడం జరిగింది,విషయం తెలు సుకున్న మృతున్ని అల్లుడు బోడ్డుపల్లి ఆంజనేయులు సంఘటన స ్థలాన్నికి చేరుకొని వెంటనే ఫోన్ ద్వారా మృతున్ని అన్నకు సమా చారం తెలపడం జరిగింది,రక్త స్రావంలో ఉన్న తమ్ము డిని స్థానికంగా ఉన్న ఆర్ఎంపి వైద్యునికి చూపి ంచగా తలకు బలమైన గాయలు కావడంతో తీవ్ర ంగా రక్త స్రావం అయి నది,వెంటనే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సహాయంతో తీసుకపోవడం జరిగింది, దేవరకొండలో చికిత్స పొందుతున్న బ్రహ్మాం పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తీసుకెళ్ళమన్ని డాక్టర్లు తెలపడంతో బుదవారం తెల్లవారు జామున హైద్రాబాద్‌కు తరలిస్తుండగా మార్గ మాద్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు.మృతున్ని అన్నా ఫిర్యాదు మేరుకు పోలీసులు బుదవారం నాడు అజ్మాపురం గ్రామంలో విచారణ చర్యలు చేపట్టినారు. పంచానమ అనంతరం మృతదేహన్ని పోస్టుమార్టుం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.

# అక్రమంగా డబ్బాలు తొలగించడాన్ని ఆపండి



**భువనగిరి, డిసెంబర్ 03 ప్రభాతవార్త :** ఎంపిడిఓ ఆఫీస్ ఎదురుగా ఎటువంటి నోటీసులు లేకుండా డబ్బాలను అకారణంగా తొలగించడాన్ని పట్టణ మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ సిబ్బంది కూల్చివేతకు పూనుకోగా కూల్చివేతను ఆపాలంటూ శనివారం డబ్బా జయమానుల సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి మాజి చైర్మన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, టిపిసిసి సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ సంఘీభావం ప్రకటించారు. పురపాలక సంఘం వారు స్ట్రీట్‌వెండర్స్‌ను ఆదుకొని ప్రత్యామ్నాయం చూపించాలన్నారు. టిఆర్ఎస్ నాయకుల మధ్య పోరులో ఎండిఓ ఆఫీస్ వద్ద ఉన్న డబ్బా యజమాను మీద పడిందని దీన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు భువనగిరి శ్రీనివాస్ నేత పేర్కొన్నారు. రాష్ట్రంలో సమస్యలే లేనట్లు డబ్బా యజమానుల మీద అధికారుల దృష్టిపడడం టిఆర్ఎస్ పార్టీ నియంత పాలనకు పరాకాష్టగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో దిడ్డికాడి వెంకటేశ్, గడ్డం నర్సింహ, ఎండి.అతిక్, కంచనపల్లి రాము, ఎండి.యాకూబ్, ఎండి.ఖాదర్, ఏ.శ్రీకాంత్ పాటు డబ్బాల యజమానులు పాల్గొన్నారు.

# పోరు యాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**భువనగిరి, డిసెంబర్ 03 ప్రభాతవార్త :** బీసి సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పులపు మేరకు జ్యోతిరావు ఫూలే విగ్రహం వద్ద బిసి విద్యార్థి, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు వరికుప్పల మదు ఆద్వర్యంలో బిసి విద్యార్థి యువజనుల పోరు యాత్ర వాల్ పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అద్యక్షులు కొత్త నర్సింహస్వామి పాల్గొని మాట్లాడారు. ఈ నెల 8న జిల్లా కేంద్రానికి రానున్న బిసి విద్యార్థి యువజనుల పోరు యాత్రను పోర్టీలకతీతంగా బీసీలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలపునిచ్చారు.ఈ నెల 8న యాదాద్రి జిల్లాకు చేరుకోనుందని బీసీలంతా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసి మహిళా అధ్యక్షురాలు గుండు జ్యోతి గౌడ్, ప్రధాన కార్యదర్శి బోయిన ఝాన్సి, పట్టణ కార్యదర్శి గాజుల క్రాంతికుమార్, అశోక్‌చారి, సాయిని యాదగిరి, ఎరుకల వెంకటేశ్ గౌడ్, సాబన్కార్ వెంకటేశ్, బండిగాని వెంకన్న గౌడ్, బీమగాని మహేష్‌గౌడ్, బండిగారి భరత్ గౌడ్, సత్యనారాయణ బీసీ నాయకులు పాల్గొన్నారు.

# కుల వృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం చేయుత



**గుండాల, డిసెంబర్ 03 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులకు చేయుతనివ్వడంలో భాగంగా మత్స్య సంక్షేమ కార్మికులకు చేపల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్ అన్నారు. శనివారం మత్స్య సహకార సంఘం ఆద్వర్యంలో గుండాల, నూనెగూడెం గ్రామాల్లో గల చెరువుల్లో చేపపిల్లల పంపిణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మత్స్యకార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, జిల్లా మత్స్య సహకార సంఘం అధికారి రవినాయక్, నాయకులు గార్లపాటి సోమిరెడ్డి, కుంచాల సుశీల, బాలకృష్ణ, ఆర్ఎన్ ఆంజనేయులు, రమేష్, వెంకటేశ్, సుబ్రమణ్యం, మైస వెంకటనారాయణ, సురేష్, కొలిపాక మల్లయ్య, శ్రీను, గుజ్జ సత్తయ్య, యాట నర్సింహ, యాదయ్య, రొయ్యల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మినారాయణ స్వామి ఆలయానికి విరాళాలు



**బీబీనగర్, డిసెంబర్ 03 ప్రభాతవార్త :** మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ మూలవిరాట్ లక్ష్మి నారాయణస్వామి ఆలయ పునః నిర్మాణం కొరకు భక్తులు విరాళాలను అందజేశారు. కసిరెడ్డి మల్లారెడ్డి ప్రేమలత దంపతులు, కసిరెడ్డి ఉమాహేశ్వర్‌రెడ్డి సౌమ్య దంపతులు రూ.లక్ష విరాళాలు శనివారం ఆలయ కమిటి చైర్మన్ రాచమల్ల శ్రీనివాసులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఆలయ పున ఃనిర్మాణానికి, విమాన గోపురం నిర్మాణం కోసం భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు కసిరెడ్డి పెద్దనారాయణరెడ్డి, బచ్చు అశోక్‌కుమార్ గుప్త, యాకరి యాదగిరి, బూర్గుపల్లి సద్గున, పల్లె యాదిరెడ్డి, సోంరమేష్, డబ్బికార్ రాజేశ్వర్, చింతల రఘుపతి, రాఖేష్, భరత్, కుమార్ గౌడ్, సుమంత్‌రెడ్డి, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమకారులకు 10 వేల పెన్షన్ ఇవ్వాలి

**మోత్కూర్, డిసెంబర్ 03 ప్రభాతవార్త :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులకు నెలకు రూ.10 వేల పెన్షన్‌ను ఇవ్వాలని బిసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మోత్కూర్‌లో తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి 13వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శ్రీకాంత్ చౌరస్తాలో బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆద్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అరి ్పంచారు. అనంతరం బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను లెక్కచేయకుండా బలమైన ఉద్యమం కొనసాగించిన అమరుల కుటుంబాలకు పెన ్షన్ మంజూరు చేయాలని, తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, ఉద్యోగాలు వస్తాయని ఊదరగొట్టిన నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి నీళ్లు, నిధులు, నిరుద్యోగులకు సరియైన ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలపై స్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు రూ.3000 నిరుద్యోగ బృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండగడప మాజి సర్పంచ్ ఎర్రబెల్లి యాదయ్య, బిఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, గనగాని నాగేష్, ఏ.రమేష్, వై.ముత్తయ్య, వెంకన్న,

# టిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**మోత్కూర్, డిసెంబర్ 03 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్శితులై బారీగా టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మోత్కూర్ మున్సిపాలిటి కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ నివాసంలో మోత్కూర్ మున్సిపాలిటి పరిధిలోని కొండాపురం, జామచెట్లబావి, గాంధినగర్, రాగిబావి, బుజిలాపురం, కొండగడప గ్రామాల నుండి 400 మంది వివిద పార్టీలకు చెందినవారు మరియు ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.ఆయాజ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజినామ చేసి 100 మంది యువకులు టిఆర్ఎస్ పార్టీలో శనివారం చేరారు. అనంతరం జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ లేకుండా ఏకపక్షంగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్శితులై టిఆర్ఎస్‌లో బారీగా వలసలు పెరుగుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి మంచి గౌరవం దక్కే విధంగా కృషి చేస్తానని, రానున్న ఎన్నికల్లో మంచి మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మోత్కూర్, అడ్డగూడూర్ ఎంపిపిలు రచ్చ కల్పన అంజయ్య, జెడ్పిటిసిలు గోరిపల్లి శారధ సంతోష్‌రెడ్డి, జ్యోతి రాములు, వైస్ ఎంపిపి బుశిపాక లక్ష్మి, మండల




అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మార్కెట్ కమిటి చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ మేగారెడ్డి, అడ్డగూడూర్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.